# ప్రజాక్షేత్రం

PRAJA KSHETRAM

| prajakshetram.in |




సంపుటి: 01 | సంచిక: 274 | హైదరాబాద్ | గురువారం | 20-03-2025 | పేజీలు: 08 | వెల 4/-

## తెలంగాణ బడ్జెట్
# రూ. 3,04 లక్షల కోట్లు

### బడ్జెట్ ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క
### రెవెన్యూ వ్యయం రూ. 2,26 లక్షల కోట్లు



**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):**
తెలంగాణ రాష్ట్ర బడ్జెట్ ను డిప్యూటీ సీఎం, ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క 2025 26 ఏడాదికి రూ.3,04,965 కోట్లతో బడ్జెట్‌ను సభకు సమర్పిస్తున్నట్లు చెప్పారు. రెవెన్యూ వ్యయం రూ.2,26,982 కోట్లు, మూలధన వ్యయం రూ.36,504 కోట్లుగా పేర్కొన్నారు. రాష్ట్రాన్ని అగ్రగామిగా నిలిపేందుకు మెగా మాస్టర్ ప్లాన్ 2050 రూపొందించాం. తెలంగాణ ఆర్థిక వ్యవస్థను పదేళ్లలో ట్రిలియన్ డాలర్లకు చేర్చడమే లక్ష్యంగా కార్యాచరణ చేపడుతున్నాం. చైనా ప్లస్ వన్ వ్యూహంతో రాష్ట్రాన్ని గ్లోబల్ తయారీ కేంద్రంగా అభివృద్ధి చేస్తాం. ప్రతి మండలంలో మహిళలతో రైస్ మిల్లులు, మినీ గోదాములు ఏర్పాటు చేస్తాం. ఐకేపీ కేంద్రాల్లో కొన్న ధాన్యాన్ని మహిళా రైస్ మిల్లుల్లో మిల్లింగ్ చేయిస్తాం. ఆ బియ్యాన్ని ఎఫ్‌సీఐకి సరఫరా చేసే బాధ్యతను మహిళా

మిగతా 2వ పేజీలో

## అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్..

రాష్ట్ర బడ్జెట్ పై
బీర్ల ఐలయ్య
కీలక వ్యాఖ్యలు
అన్ని వర్గాలకు
న్యాయం చేసే
విధంగా బడ్జెట్
బీఆర్ఎస్ పార్టీ
జీర్ణించుకోలేక
బడ్జెట్ పై విమర్శలు




02

## ఇది మాటల బడ్జెట్
# ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్..

### పద్దుపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

రూ. 4 వేల పెన్షన్ మరిచిపోయారు
మహాలక్ష్మీ ప్రస్తావన లేదు
2 లక్షల ఉద్యోగాలు ఎక్కడికి పోయాయి
తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం
100 శాతం రుణమాఫీ జరగలేదు.
ఆటో డ్రైవర్ల అవస్థలు పట్టించుకోలేదు
విద్యా భరోసా మరిచారు



02

## ఈ బడ్జెట్ నాలుగేళ్లకు పెట్టరా.. ఒక్క ఏడాదికి పెట్టరా తెలియదు..

బడ్జెట్ కి సంబంధించి అనేక ఆశలు ఉన్నాయి..
కేంద్రం సపోర్టు లేకుండా..
అప్పులపై బడ్జెట్ నెరవేరడం కష్టం..
సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

02



## బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ..
# పైసలు తక్కువ

**బడ్జెట్ లో కాంగ్రెస్ చెప్పినవన్నీ అబద్ధాలే**
**రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రూ. 4.37 లక్షల కోట్ల అప్పు**
**కానీ కాంగ్రెస్ సర్కార్ రూ. 7 లక్షల కోట్లు అని అబద్ధాలు చెప్పింది**
**బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత**

02



## బడ్జెట్ ను చూస్తుంటే.. ఆదాయం చరానా.. అప్పులు బరానా అన్నట్లు ఉంది..

ఈ బడ్జెట్ చూస్తుంటే హామీలను ఎగవేసేలా ఉంది..
రాష్ట్రాన్ని దివాలా తీసేలా కాంగ్రెస్ బడ్జెట్ ప్రవేశ పెట్టింది..
ఆదాయం చరానా.. అప్పులు బరానా అన్నట్లు ఉంది: మహేశ్వర్ రెడ్డి



**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** ఈ రోజు అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన బడ్జెట్ చూస్తే హామీల ఎగవేతల బడ్జెట్ లా ఉందని బీజేఎల్పీ నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి ఆరోపించారు. ఇది మొండి చేయి ఇచ్చే బడ్జెట్.. గొప్పలు చెప్పుకొనే బడ్జెట్.. కేవలం 36 వేల కోట్లతో అభివృద్ధి ఎలా సాధ్యమో భట్టి విక్రమార్క చెప్పాలన్నారు. ఈ రాష్ట్రాన్ని దివాలా తీసేలా పెట్టారు బడ్జెట్ అని మండిపడ్డారు. ఆదాయం చరానా.. అప్పు బరానా అన్నట్లు ఉంది.. బడ్జెట్ నిండా అప్పులే ఉన్నాయి.. రాష్ట్ర అప్పులు మరింత

మిగతా 2వ పేజీలో

## మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?..

### లోకేష్ వ్యాఖ్యలపై బొత్స ఫైర్!

ప్రశ్నోత్తరాల సమయంలో లోకేష్ vs బొత్స
విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి
గత ప్రభుత్వమే కారణమన్న లోకేష్
మంత్రి గారికి ఈ లెక్క
ఎక్కడి నుంచి వచ్చిందో అన్న బొత్స


02



02

## పార్లమెంట్‌ను సందర్శించిన బిల్‌గేట్స్

పార్లమెంట్‌ను సందర్శించిన బిల్‌గేట్స్
కేంద్రమంత్రి జేపీ నడ్డాతో భేటీ.. కీలక అంశాలపై చర్చ



## ఢిల్లీ వీధుల్లో క్రికెట్ ఆడిన న్యూజిలాండ్ ప్రధాని

సోషల్ మీడియాలో పోస్టు చేసిన క్రిస్టోఫర్ లక్సాన్



02

## మందకృష్ణతో నాకేం విభేదం లేదు..

### ఆయన కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు

అసెంబ్లీ కమిటీ హాల్ లో
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని
కలిసి ఎస్సీ సంఘాల నాయకులు
ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు
చేసినందుకు అసెంబ్లీ కమిటీ
హాల్ లో సీఎం రేవంత్ కి
అభినందన సభ
నన్ను ఒక్కడినే కాదు..
రాహుల్ గాంధీని..
కేబినెట్ ని అభినందించాలి



02

## పార్లమెంట్‌ను సందర్శించిన బిల్‌గేట్స్

- పార్లమెంట్‌ను సందర్శించిన బిల్‌గేట్స్
- కేంద్రమంత్రి జేపీ నడ్డాతో భేటీ.. కీలక అంశాలపై చర్చ

**నేషనల్ బ్యూరో, మార్చి 19(ప్రజాక్షేత్రం):** మైక్రోసాఫ్ట్ మాజీ సీఈవో బిల్‌గేట్స్ ఢిల్లీలో పర్యటిస్తున్నారు. పర్యటనలో భాగంగా బిల్‌గేట్స్ పార్లమెంట్ భవనాన్ని సందర్శించారు. కేంద్ర మంత్రి, బీజేపీ జాతీయ అధ్యక్షుడ జేపీ నడ్డాతో బిల్‌గేట్స్ సమావేశం అయ్యారు. ఈ సందర్భంగా పలు కీలక అంశాలపై చర్చించినట్లుగా తెలుస్తోంది.

ఇదిలా ఉంటే మధ్యాహ్నం ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబుతో బిల్‌గేట్స్ సమావేశం కానున్నారు. విద్య, ఆరోగ్యం, వ్యవసాయ సహకారం గురించి చర్చించనున్నారు. పలు ఒప్పందాలు చేసుకునే అవకాశం ఉంది. మూడేళ్లలో బిల్‌గేట్స్‌కి ఇది మూడో పర్యటన కావడం విశేషం.

## ఢిల్లీ వీధుల్లో పిల్లలతో క్రికెట్ ఆడిన న్యూజిలాండ్ ప్రధాని

**సోషల్ మీడియాలో పోస్టు చేసిన క్రిస్టోఫర్ లక్సాన్**

**నేషనల్ బ్యూరో, మార్చి 19(ప్రజాక్షేత్రం):** న్యూజిలాండ్ ప్రధాని క్రిస్టోఫర్ లక్సాన్ భారత్‌లో పర్యటిస్తున్నారు. మంగళవారం ప్రధాని మోడీ.. పలువురు కేంద్ర పెద్దలతో సమావేశం అయ్యారు. ఇక ఇరుదేశాల ద్వైపాక్షిక సంబంధాలపై సంతకాలు జరిగాయి. బిజిబిజీగా గడిపిన క్రిస్టోఫర్ లక్సాన్.. ఏమనుకున్నారో ఏమో తెలియదు గానీ.. కాసేపు సామాన్యుడిలా మారిపోయారు. ఆట విడుపు కోసం పిల్లాడిలా మారిపోయారు. అంతే ఢిల్లీ వీధుల్లోకి వెళ్లి.. చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడారు. కొద్దిసేపు బ్యాటింగ్ చేసిన తర్వాత.. బౌలింగ్ చేశారు. న్యూజిలాండ్ మాజీ క్రికెటర్ రాస్ టేలర్ కూడా ఈ ఆటలో పాల్గొన్నారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలను లక్సాన్ తన 'ఎక్స్'లో పోస్టు చేశారు. భారత్, న్యూజిలాండ్‌ను దగ్గర చేయడంలో క్రికెట్‌ను మించింది మరొకటి లేదని చెప్పుకొచ్చారు. ప్రస్తుతం ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.

ఇటీవల దుబాయ్ వేదికగా జరిగిన ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ఫైనల్‌లో న్యూజిలాండ్‌పై టీమిండియా 4 వికెట్ల తేడాతో గెలిచి కప్పు సాధించింది. ఈ టోర్నమెంట్ తర్వాత న్యూజిలాండ్ ప్రధాని భారత్‌లో పర్యటించడం విశేషం.



# తెలంగాణ బడ్జెట్ రూ. 3,04 లక్షల కోట్లు

మొదటిపేజి తరువాయి

స్వయం సహాయక సంఘాలకు అప్పగిస్తాం. మండల మహిళా సమాఖ్యల ద్వారా ఆర్టీసీకి అద్దెకు 600 బస్సులు కేటాయిస్తాం. ఎస్సీ ఉపకులాల వర్గీకరణ చట్టాన్ని అమలు చేస్తున్న మొదటి రాష్ట్రం తెలంగాణ.

తెలంగాణ ప్రజలు మమ్మల్ని నమ్మి అధికారం కట్టబెట్టారు. ప్రజలకు జవాబుదారీతనంగా ఉంటూ పాలన సాగిస్తున్నాం. గత ప్రభుత్వ పాలనలో ఛిద్రమైన ఆర్థిక వ్యవస్థను గాడిలో పెడుతున్నాం. తాత్కాలిక, దీర్ఘకాలిక ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకుని పనిచేస్తున్నాం. కొందరు దుష్ప్రచారమే పనిగా పెట్టుకున్నారు. ప్రభుత్వ ప్రతి చర్యనూ నిందిస్తూ ఆరోపణలు చేస్తున్నారు. గత ప్రభుత్వం 2 పడక గదుల ఇళ్లు ఇస్తామని ప్రజలకు నిరాశ మిగిల్చింది.

### ఏయే రంగాలకు ఎన్ని వేల కోట్ల కేటాయింపులంటే..

- చేయూత పింఛన్లు రూ.14,861 కోట్లు
- మహాలక్ష్మి పథకానికి రూ.4,305 కోట్లు
- గృహజ్యోతి- రూ.2,080 కోట్లు
- రాజీవ్ ఆరోగ్యశ్రీ- రూ.1,143 కోట్లు
- గ్యాస్ సిలిండర్ రాయితీ- రూ.723 కోట్లు
- రాజీవ్ యువ వికాసం- రూ.6వేలకోట్లు
- ఎస్సీ సంక్షేమం: రూ40,232 కోట్లు
- ఎస్టీ సంక్షేమం- రూ.17,169 కోట్లు
- బీసీ సంక్షేమం- 11,405 కోట్లు
- చేనేత రంగానికి- రూ.371 కోట్లు
- మైనార్టీ సంక్షేమశాఖ- రూ.3,591 కోట్లు
- పంచాయతీరాజ్ శాఖ- రూ.31,605 కోట్లు
- వ్యవసాయశాఖ- రూ.24,439 కోట్లు
- విద్యాశాఖ- రూ.23,108కోట్లు
- మహిళా శిశుసంక్షేమశాఖ - రూ.2,862 కోట్లు
- పశు సంవర్ధకశాఖ- రూ.1,674 కోట్లు
- పౌర సరఫరాల శాఖ- రూ.5,734కోట్లు
- కార్మికశాఖ- రూ.900 కోట్లు
- పరిశ్రమలశాఖ- రూ.3,527 కోట్లు



- ఐటీ రంగం- రూ.774 కోట్లు
- విద్యుత్ రంగం- రూ.21,221 కోట్లు
- పురపాలక రంగం- రూ.17,677 కోట్లు
- నీటి పారుదలశాఖ- రూ.23,373 కోట్లు
- రోడ్లు, భవనాల శాఖ- రూ.5,907 కోట్లు
- పర్యాటక రంగం- రూ.775 కోట్లు
- క్రీడలు- రూ.465 కోట్లు
- అటవీ, పర్యావరణం - రూ.1,023 కోట్లు
- దేవాదాయశాఖ- రూ.190 కోట్లు

## బడ్జెట్ ను చూస్తుంటే.. ఆదాయం చరానా.. అప్పులు బరానా అన్నట్లు ఉంది..

మొదటిపేజి తరువాయి

పెరిగే సూచికగా ఉంది.. ఇన్ని రకాలుగా అప్పులు చేసిన ఏం అభివృద్ధి చేశారని ప్రశ్నించారు. ఈ సారి కూడా నిరుద్యోగులకు మొండి చేయి చూపిస్తారని అర్థం అయ్యింది.. మహిళలకు ఇస్తామన్న హామీలు ఎందుకు పొందు పర్చలేదో చెప్పాలని మహేశ్వర్ రెడ్డి డిమాండ్ చేశారు.

ఇక, రైతు భరోసాకి నిధులు ఏ రకంగా సరిపోతాయనేది చెప్పాలని బీజేపీ ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి అడిగారు. వ్యవసాయ కూలీలకు బడ్జెట్ కేటాయించకపోవడం బాదకరం అన్నారు. రైతులను మోసం చేసేలా ఉంది ఈ బడ్జెట్.. రైతులకు ఇచ్చిన హామీలు 42 వేల కోట్లు అవసరం.. ఆది ఎక్కడా బడ్జెట్ లో పెట్టకపోవడం చూస్తే.. మరోసారి రైతులను మోసం చేయబోతున్నారని అర్థం అవుతుంది.. బీసీ సబ్ ప్లాన్ ప్రకారం బడ్జెట్ ప్రవేశ పెట్టకపోవడం ఎలా అని ప్రశ్నిస్తున్నాం..

మైనారిటీలతో పోల్చుకుంటే 16 వేల కోట్లు బీసీలకు ఇవ్వాల్సి వస్తుంది.. కానీ, 11 వేల కోట్లు మాత్రమే కేటాయించారు.. అంటే మైనారిటీలపై ఉన్న ప్రేమ బీసీల మీద లేదా అని మహేశ్వర్ రెడ్డి ప్రశ్నించారు.

# ఇది మాటల బడ్జెట్ ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్..

## పద్దుపై కేటీఆర్ సంచలన వ్యాఖ్యలు

- రూ. 4 వేల పెన్షన్ మరిచిపోయారు
- మహాలక్ష్మి ప్రస్తావన లేదు
- 2 లక్షల ఉద్యోగాలు ఎక్కడికి పోయాయి
- తెలంగాణ ఆర్థిక వ్యవస్థ ఛిన్నాభిన్నం
- 100 శాతం రుణమాఫీ జరగలేదు.
- ఆటో డ్రైవర్ల అవస్థలు పట్టించుకోలేదు
- విద్యా భరోసా మరిచారు

**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క శాసన సభలో రాష్ట్ర వార్షిక బడ్జెట్ 202526 ను ప్రవేశపెట్టారు. రూ. 3 లక్షల 4 వేల 965 కోట్ల బడ్జెట్ ను రేవంత్ సర్కార్ ప్రవేశపెట్టింది. ఈ బడ్జెట్ పై కేటీఆర్ విమర్శలు గుప్పించారు. అసెంబ్లీ మీడియా పాయింట్ వద్ద కేటీఆర్ మాట్లాడుతు.. "రాష్ట్రంలో రైతులు, ప్రజలు ఎదురు చూశారు.. కానీ ఆరు గ్యారెంటీలు గోవిందా అని అర్థం అయ్యింది.. ఈ ప్రభుత్వం ఏర్పడ్డాక ఇది రెండో బడ్జెట్ ప్రతిపాదన.. ఇందులో 420 హామీల్లో ఒక్క గ్యారంటీపై కూడా మాట్లాడలేదు.. 4000 పెన్షన్ మరిచి పోయారు.. మహిళలకు ప్రకటించిన మహాలక్ష్మి ప్రకటించలేదు.

ఆటో డ్రైవర్లు అవస్థలు పడుతుంటే.. వారికి ఉపశమనం కల్పించే మాట కూడా మాట్లాడలేదు.. స్విగ్గీ, zomato వర్కర్లకు వర్కర్స్ బోర్డు అన్నారు మర్చిపోయారు.. ఆడ బిడ్డలకు తీరని అన్యాయం చేశారు.. 500 రోజులు పూర్తయినా కూడా రూ. 2500 ఇవ్వలేదు.. యాదవులకు గొర్రెలు అన్నారు.. పట్టించుకోలేదు.. గౌడులకు మద్యం దుకాణాల్లో ప్రత్యేక వాటా అన్నారు మోసం చేశారు.. అశోక్ నగర్ లో చాయితాగుతూ 2 లక్షల ఉద్యోగాలు ఇస్తామని రాహుల్ గాంధీ ఫోజులు కొట్టారు.. ఉద్యోగాలు భర్తీ చేయలేదు.. రాహుల్ గాంధీ దమ్ముంటే ఇప్పుడురా అశోక్ నగర్ కు అని సవాల్ విసిరారు.

విద్యా భరోసా అన్నారు.. ఇవ్వలేదు.. గురుకులాల్లో విద్యార్థులు చనిపోతుంటే పట్టించుకోవడం లేదు.. పేక మేడల్లాగా తెలంగాణ ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తున్నారు.. తెలంగాణ కు కాంగ్రెస్ వైరస్ సోకింది.. ఇది దేశానికే సిగ్గు చేటు పాలన.. ఇది ఢిల్లీకి మూటలు పంపే బడ్జెట్.. మూసి ప్రక్షాళన పేరుతో ఢిల్లీకి మూటలు మోస్తున్న పాలన.. ఏ ఒక్క ఊరిలో 100 శాతం రుణ మాఫీ జరిగినట్లు చూపించినా మా ఎమ్మెల్యేలు రాజీనామా చేస్తామని సవాల్ విసిరారు.. కానీ ప్రభుత్వానికే ఎక్కడ ఎంత రుణ మాఫీ జరిగిందో స్పష్టత లేదు.. రోజూ రంకెలు వేయడం కాదు.. అంకెలు ఎందుకు మారాయో మీడియా ముందు



చెప్పాలి రేవంత్ రెడ్డి.. నమ్మి ఓటు వేసిన పాపానికి ప్రజలను ముంచిన బడ్జెట్ ఇది.. రేవంత్ రెడ్డి అసమర్థత వల్ల ఆర్థిక వ్యవస్థ పడిపోతుందన్నారు.

లక్షా 60 వేల కోట్లు అప్పు చేసి ఒక్క ప్రాజెక్టు కూడా మొదలు పెట్టలేదు.. తొండ ముదిరితే ఊసరవెల్లి అయినట్లు.. ఊసరెల్లి ముదిరితే రేవంత్ రెడ్డి అవుతాడు.. కార్యకర్తలకు 6 వేల కోట్ల పంచి పెడతాం అంతే అది యువ వికాసం కాదు.. ఢిల్లీ వికాసం అవుతుంది.. రాష్టంలో ఎవరు ఆనందంగా ఉన్నారని అందాల పోటీలు పెడుతున్నారు.. ఆరు గ్యారెంటీలకి ఎగనామం పెట్టే బడ్జెట్ లా ఉంది.. ఇది చేతకాని చెత్త బడ్జెట్ గా మేము భావిస్తున్నాం.." అని కేటీఆర్ మండిపడ్డారు.

## బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ.. పైసలు తక్కువ

- బడ్జెట్ లో కాంగ్రెస్ చెప్పినవన్నీ అబద్ధాలే
- రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి రూ. 4.37 లక్షల కోట్ల అప్ప
- కానీ కాంగ్రెస్ సర్కార్ రూ. 7 లక్షల కోట్లు అని అబద్ధాలు చెప్పింది
- బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత

**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** తెలంగాణ బడ్జెట్ లో ప్రవచనాలు ఎక్కువ పైసలు తక్కువ ఉన్నాయని బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత అన్నారు. చెప్పిన మాటలే చెప్పడం తప్ప.. అందులో ఎలాంటి నిజాలు లేవన్నారు. ప్రభుత్వం కట్టిన అప్పు 30 వేల కోట్ల రూపాయలు మాత్రమే.. కానీ, లక్ష 40,000 కోట్లు అప్పు కట్టినమని సీఎం రేవంత్ రెడ్డి చెబుతున్నారు.. రాష్ట్రం ఏర్పడినప్పటి నుంచి 4, 37,000 కోట్ల రూపాయల అప్పు ఉంది.. కానీ, ఏడు లక్షల కోట్ల అప్పు అని కేసీఆర్ ప్రభుత్వంపై నిందలు వేశారు.. బడ్జెట్ బుక్ లో కాంగ్రెస్ ప్రభుత్వం చెప్పినవన్నీ అబద్ధాలని తేలింది అని కవిత మండిపడ్డారు.

ఇక, బడ్జెట్ లో ఆత్మస్తుతి, పరనింద తప్ప ఏం లేదని మండలి విపక్ష నేత మధుసూదనాచారి తెలిపారు. శుష్క ప్రియాలు, శూన్య హస్తాలే కనిపించాయి.. ఎన్నో హామీలను ఇచ్చి.. అన్ని తుంగలో తొక్కి.. ఆశల మీద నీళ్లు చల్లారు అని ఆరోపించారు. వైద్య, విద్య, మహిళ సంక్షేమంలో సరైన న్యాయం జరగలేదు.. రాష్ట్రాన్ని ఛిద్రం చేసి ఇబ్బందుల్లోకి నెట్టారు.. ఇది తిరోగమన బడ్జెట్ అని ఆయన పేర్కొన్నారు. కాగా, గత పదేళ్లలో కావాల్సిన నిధులు ఇచ్చింది కేసీఆర్ ప్రభుత్వం మాత్రమేనని ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్ రెడ్డి అన్నారు. ప్రాజెక్టులను నిర్మించింది కేసీఆర్ ప్రభుత్వం.. అవగాహన రాహిత్యం వల్ల కాంగ్రెస్ చేతగాని తనం వల్ల ప్రజలు నష్టపోతున్నారు అని



మండిపడ్డారు. ఎండిపోయిన లక్ష ఎకరాలకు నష్ట పరిహారం ఇవ్వాలి అని డిమాండ్ చేశారు.

## అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్..

- రాష్ట్ర బడ్జెట్ పై బీర్ల ఐలయ్య కీలక వ్యాఖ్యలు
- అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్
- బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక బడ్జెట్ పై విమర్శలు



**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై బీర్ల ఐలయ్య కీలక వ్యాఖ్యలు చేశారు. అన్ని వర్గాలకు న్యాయం చేసే విధంగా బడ్జెట్ ఉందని కొనియాడారు. బీఆర్ఎస్ పార్టీ జీర్ణించుకోలేక బడ్జెట్ పై విమర్శలు చేస్తోందన్నారు. పేద, బడుగు, రైతు, మహిళలకి ఉపయోగపడేలా ఉన్న ఈ బడ్జెట్ ను జీర్ణించుకోలేక మాట్లాడుతున్నారని మండిపడ్డారు. రాబోయే రోజుల్లో ట్రిలియన్ డాల్లర్ కు చేర్చేందుకు ముఖ్యమంత్రి కష్టపడుతున్నారు అని తెలిపారు.

బడ్జెట్ లో మహిళలకు, రైతులకు పెద్దపీట వేసాము..యువతకి యువ వికాసం అంటే బీఆర్ఎస్ విమర్శలు చేస్తుంది.. గతంలో దళితున్ని ముఖ్యమంత్రిని చేస్తామని మోసం చేశారు బీఆర్ఎస్ వాళ్లు.. తెలంగాణ ప్రజలను కూని చేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం. కాళేశ్వరం పేరుతో కూలేశ్వరం చేశారు.. మామా, అల్లుడు, బామ్మర్ది కలిసి తెలంగాణను మోసం చేశారు. ఈ రోజు మేము ప్రవేశ పెట్టిన బడ్జెట్ రైసింగ్ తెలంగాణకు సూచిక అని బీర్ల ఐలయ్య తెలిపారు.

## ఈ బడ్జెట్ నాలుగేళ్లకు పెట్టరా.. ఒక్క ఏడాదికి పెట్టరా తెలియదు..

- బడ్జెట్ కి సంబంధించి అనేక ఆశలు ఉన్నాయి..
- కేంద్రం సపోర్టు లేకుండా.. అప్పులపై బడ్జెట్ నెరవేరడం కష్టం..
- సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు

**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** బడ్జెట్ కి సంబంధించి అనేక ఆశలు ఉన్నాయని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. కానీ, ఆ ఆశలు తీరే విందంగా లేదు.. కేవలం కేంద్రం సపోర్టు లేకుండా.. అప్పులపై బడ్జెట్ నెరవేరడం కష్టం.. అలా తీరాలంటే మంత్రదండం కావాల్సి ఉంటుంది.. కేంద్రానికి ఒక్క రూపాయి ఇస్తే.. 41 పైసా వస్తుంది.. ఇక్కడి పరిస్థితికి అక్కడ ఏ ప్రభుత్వం ఉన్నా పరిస్థితి ఇలానే ఉంటుంది.. ఎన్నికల్లో పోటా పోటీగా ఎన్నో హామీలు ప్రకటించారు.. ఇప్పటికే, రాష్ట్ర అప్పు 8 లక్షల కోట్లకు చేరింది అన్నారు. ఇక, ఉన్నంతలో ప్రాక్టికల్ గా ఈ బడ్జెట్ పెట్టారు.. గొప్పలకు పోకుండా ఈ బడ్జెట్ ప్రతిపాదన పెట్టారు.. గత ఏడాది వాస్తవ బడ్జెట్ కంటే 25 వేల కోట్లు గ్యాప్ ఉందని సీపీఐ ఎమ్మెల్యే కూనంనేని పేర్కొన్నారు.

అయితే, రుణ మాఫీ ఇప్పుడు ఉండదు కాబట్టి ప్రభుత్వానికి కలిసి వచ్చే అవకాశం ఉందని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు తెలిపారు. ఇది కొంత బెటర్ మెంట్.. ఓవరాల్ గా ప్రాజెక్టులకి కేటాయించిన బడ్జెట్ చాలదని నా ఉద్దేశం.. యంగ్ ఇండియా స్కూల్స్ కి 2900 కోట్ల రూపాయలు మాత్రమే కేటాయించారు.. వాస్తవానికి 11,600 కోట్లు పెట్టాలి.. మరి ఇది నాలుగు ఏళ్లకు పెట్టరా.. లేక ఒక్క ఏడాదికి పెట్టరా తెలియదన్నారు. ఎస్సీ, ఎస్టీలకు కేటాయించిన బడ్జెట్ బాగానే ఉంది.. కానీ, అది అమలు అవుతుందా లేదా చూడాలి.. ఏదేమైనా ఈ బడ్జెట్ కొంత తీయగా.. కొంత చేదుగా కలిసి ఉంది.. ప్రభుత్వం కేంద్ర సర్కార్ పై కొట్లడితే కొంత సాధ్యం అవుతుంది.. ఖర్చు పెట్టకుండా అభివృద్ధి జరిగేవి చూడాలి.. ఔట్ సోర్సింగ్, కాంట్రాక్టు ఉద్యోగుల గురించి ఈ బడ్జెట్లో పెట్టలేదు.. పని భద్రతా కల్పించే అంశం లేదు.. ఆదాయ మార్గాలు ప్రభుత్వం వెతకాలి.. జర్నలిస్టులకు కూడా పని భద్రత లేదు.. బడ్జెట్ అంటే కేవలం లెక్కలు మాత్రమే కాదు.. ఉద్యోగులకు అందాల్సినవి.. అందుతున్నాయా లేదా చూడాలి.. ఈ బడ్జెట్ అందరికీ అందుతుందని నేను అనుకోవడం అని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు చెప్పుకొచ్చారు.



## మందకృష్ణతో నాకేం విభేదం లేదు

- ఆయన కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు
- అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు
- ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ
- నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి

**తెలంగాణ బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** ఎస్సీ ఉపకులాల వర్గీకరణ బిల్లుకు శాసనసభ ఆమోదం తెలిపిన నేపథ్యంలో అసెంబ్లీ కమిటీ హాల్ లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని కలిసి ఎస్సీ సంఘాల నాయకులు ధన్యవాదాలు తెలిపాయి. వర్గీకరణ పోరాటంలో అమరులైన వారికి నివాళిగా 2 నిముషాలు మౌనం పాటించారు సీఎం, పీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్, మంత్రులు, ఎమ్మెల్యేలు. పెద్ద సంఖ్యలో తరలివచ్చి ముఖ్యమంత్రి కి ధన్యవాదాలు తెలిపిన మాదిగ సంఘాల నేతలు. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు చేసినందుకు అసెంబ్లీ కమిటీ హాల్ లో సీఎం రేవంత్ కి అభినందన సభ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ..

"నన్ను ఒక్కడినే కాదు.. రాహుల్ గాంధీని... కేబినెట్ ని అభినందించాలి.. రాహుల్ గాంధీ నేనున్న అని చెప్పడం తో ధైర్యం వచ్చింది.. దామోదర రాజ నర్సింహ కేబినెట్ సబ్ కమిటీ ఛైర్మన్ తీసుకో అంటే నాకు వద్దు అన్నారు.. నా పనే నేను ఎక్కువ చేసుకున్న అనుకుంటారు అని వద్దన్నారు.. 199 పేజీల విశ్లేషణ ఇచ్చారు కమిషన్ ఛైర్మన్. ఇప్పటి వరకు ఉద్యోగాలు రాని.. వర్గాలను కూడా గుర్తించాం.. ఇప్పుడు తొమ్మిది కాదు..పావు తక్కువ పది మీ రిజర్వేషన్. ఇది ఎవరికి వ్యతిరేకం కాదు.. మీకు జరిగిన అన్యాయాన్ని సరిదిద్దడం.. నేను ఉన్న కాబట్టి వేగంగా సుప్రీం కోర్టు తీర్పు అమలు చేశా.. నాకు మొదటి నుండి మాదిగ పిల్లలే నా వెంట ఉన్నారు.

మీకు సహనం ఎక్కువ.. పదేళ్లు వేచి చూశారు.. నాకు అవకాశం ఇచ్చారు.. సుప్రీం కోర్టు లో కేసులు వాయిదా పడుతున్నాయి.. అందుకే నేనే మంచి అడ్వకేట్ నీ పెట్టి పంపిన.. మందకృష్ణ తో నాకేం విభేదం లేదు.. కానీ ఆయన నా కంటే... కిషన్ రెడ్డిని ఎక్కువ నమ్ముతున్నాడు. బీజేపీ పాలిత రాష్ట్రాల్లో కూడా ఇప్పటి వరకు అమలు చేయలేదు.. మీ జాతికి న్యాయం చేయాలని అనుకున్న.. బిల్లుకు ప్రాసెస్ ఉంటది.. అందుకే పకడ్బందీ గా చేశాం.నదామన్న నీ ముందు పెట్టీ అమలు చేశాం.. బిల్లు అమల్లోకి వచ్చేంత వరకు నోటిఫికేషన్ ఇవ్వను అని చెప్పినా.. ఇప్పటి వరకు నోటిఫికేషన్ ఇవ్వలేదు.. పదేళ్లు నాతో జాతి నడుస్తుంది.. పొలం కాడా మీకు.. మాకే కదా సంబంధం.. మార్చిపోతమా.. ఓయూ కి వీసీ ఇచ్చినా.. బాసర ఐఐఐటీకి వీసీగా మాదిగకు అవకాశం ఇచ్చాం.. ఉస్మానియా ప్రిన్సిపాల్ మాదిగ నీ వేశాం.. స్టేట్ ఎలక్షన్ కమిషన్ మన అమ్మాయే.. మా వాళ్ళను పక్కన పెట్టీ కూడా మీకు అవకాశం ఇచ్చిన.. మీకు అన్యాయం అయ్యింది అని.. అవకాశం ఇచ్చాం..

ఇవాళ్టి తో ఐపోలేదు. నేను ఉన్నంత వరకు మీ వాడే కుర్చీలో ఉన్నాడు అనుకోండి.. నాకు పేరు తప్పా.. ఇంకేం ఆలోచన లేదు.. చిలక్కి చెప్పినట్టు చెప్పినా.. చింత స్వామి నాకు కాలేజి నుండి తెలుసు.. ఆవేశం తగ్గించి..ఆలోచన పెంచుకోండి. బుడగ జంగాలు ఇండ్లు ఇచ్చే బాధ్యత నాది.. కొంత ఆలస్యం అవ్వచ్చు..ఓపిక గా ఉండండి.. మీరు ఎవ్వరితో కొట్లాడకండి.. మీకేం కావాలో చేయాలో చేయడానికి మేము ఉన్నాం. ఇకపై వరుసగా నోటిఫికేషన్ లు.. పిల్లల్ని చదివించండి.. రాహుల్ గాంధీ కోసం ఓ సభ పెట్టండి.. మీరు ధర్మ యుద్ధం సభ పెట్టినప్పుడు నేను అండగా ఉన్న.. మీరు కూడా అండగా ఉండండి.. అభినందన కంటే గాంధీ కుటుంబానికి ఏం కావాలి అని ఉండదు" అని సీఎం రేవంత్ అన్నారు.

## మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?..

- లోకేష్ వ్యాఖ్యలపై బొత్స ఫైర్!
- ప్రశ్నోత్తరాల సమయంలో లోకేష్ vs బొత్స
- విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమన్న లోకేష్
- మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో అన్న బొత్స

**ఏపీ బ్యూరో, మార్చి 19(ప్రజాక్షేత్రం):** పాఠశాలల హేతుబద్ధీకరణపై సభలో ప్రశ్నోత్తరాల సమయంలో మంత్రి నారా లోకేష్, మండలి విపక్ష నేత బొత్స సత్యనారాయణ మధ్య మాటల యుద్ధం కొనసాగింది. గత ప్రభుత్వ హయాంలో విద్యా ప్రమాణాలు పూర్తిగా వెనుకబడి పోయాయని, 'నాడునేడు' పేరుతో విద్యా వ్యవస్థను పతనావస్థకు చేర్చారని టీడీపీ సభ్యులు మండిపడ్డారు. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణమని ఆరోపించిన మంత్రి లోకేష్ అన్నారు. మంత్రి లోకేష్ వ్యాఖ్యలపై వైసీపీ సభ్యులు అభ్యంతరం వ్యక్తం చేశారు. గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లరనడం సరికాదని, మంత్రి గారికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదని బొత్స పేర్కొన్నారు.

'ఉపాధ్యాయుల బదిలీల్లో రాజకీయ నాయకుల జోక్యం ఉండకూడదు. విద్య ప్రమాణాలు పెంచేందుకు కొత్త సంస్కరణలు తీసుకు వస్తున్నాం. ఐదవ తరగతి పిల్లలు రెండవ తరగతి తెలుగు చదవటానికి కూడా ఇబ్బంది పడుతున్నారు. విద్యార్థులపై పూర్తిగా దృష్టి పెట్టాం. ఎప్పటికప్పుడు అధికారులతో సమీక్షా సమావేశాలు నిర్వహించి సమస్యలు లేకుండా చూస్తున్నాం. తరగతి గదుల్లో టెక్నాలజీని జోడించి విద్యార్థులకు సులభంగా అర్థమయ్యేలా క్లాసుల నిర్వహణకు చర్యలు చేపట్టాం. వచ్చే ఏడాది నుంచి తల్లిదండ్రులకు విద్యార్థుల రిపోర్ట్ కార్డులు పంపిస్తాం. నాణ్యమైన విద్యను విద్యార్థులకు అందేలా చర్యలు తీసుకుంటాం. విద్యార్థుల సంఖ్య తగ్గిపోవడానికి గత ప్రభుత్వమే కారణం' అని మంత్రి నారా లోకేష్ ఆరోపించారు.

లోకేష్ వ్యాఖ్యలపై మండలి విపక్ష నేత బొత్స మాట్లాడుతూ... 'గత ప్రభుత్వంలో 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు వెళ్ళారనటం సరికాదు. మంత్రికి ఈ లెక్క ఎక్కడి నుంచి వచ్చిందో తెలియడం లేదు. ఉమ్మడి రాష్ట్రంగా ఉన్నప్పటి నుంచి ఏనాడూ 12 లక్షల మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాల నుంచి ప్రైవేట్ పాఠశాలలకు బదిలీ అయిన సందర్భం లేదు. సౌకర్యాలు లేవనడం కరెక్ట్ కాదు. సౌకర్యాలపై సభ్యులందరినీ తీసుకెళ్లి స్టడీ టూర్ పెట్టండి. 201419 మధ్య స్కూల్స్ ఎలా ఉన్నాయి, 201924 మధ్య ఎలా ఉన్నాయో పెద్దలతో గ్రామసభలు పెట్టి చర్చిద్దాం. ఒక్కో ప్రభుత్వానికి ఒక్కొక్క విధానం ఉంటుంది. తెలుగు మీడియంతో పాటు ఇంగ్లీష్ మీడియం కూడా ప్రోత్సహించాలన్నదే మా విధానం. ప్రాథమిక విద్య నుంచి టోఫెల్ విద్యను నేర్పించడం.. ఇంగ్లీష్ మీడియంలో ఐబి విద్యను అందించడం.. సెంట్రల్ సిలబస్ సిబిఎస్ఈని ప్రవేశపెట్టాం. మొన్న 80% మంది విద్యార్థులు ఇంగ్లీష్ మీడియంలో పరీక్ష రాశారు. కిందిస్థాయి నుంచి కమ్యూనికేషన్ కోసం ఇంటర్నేషనల్ లాంగ్వేజ్ ఇంగ్లీష్‌ను అందుబాటులోకి తెచ్చాం. రేపు ఈ సబ్జెక్ట్ మీద చర్చించాలని మేం కోరాం. ఈరోజు ఉద్యోగుల సమస్యలపై చర్చించాలని మేం వాయిదా తీర్మానం ఇచ్చాం. నేను తప్పు మాట్లాడితే రికార్డుల నుంచి నా మాటలను తొలగించండి. మేం క్షమాపణ చెప్పాలనడమేంటి?, ఎందుకు మేము క్షమాపణ చెప్పాలి?' అని ప్రశ్నించారు.





# వాస్తవాల తోనే సమాజంలో విలువలు:జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్

- కే యం డి సి లో వికసిత్ భారత్ యువ పార్లమెంట్
- మూడు జిల్లాల నుంచి 102 మంది హాజరు




**ఖమ్మం,మార్చి 19 (ప్రజాక్షేత్రం):**ప్రస్తుత సమాజంలో వాస్తవాల తోనే విలువ ఉంటుందని దీనిని యువతి యువకులు పాటించాలని జిల్లా కలెక్టర్ ముజామిల్ ఖాన్ అభిప్రాయపడ్డారు.బుధవారం నగరంలోని కవిత మెమోరియల్ డిగ్రీ కళాశాల ఆధ్వర్యంలో ఖమ్మంజరిగిన వికసిత్ భారత్ యువ పార్లమెంట్ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ యువతకు తెలివి ఉంటుంది కానీ దానిని సక్రమమైన మార్గంలో పెట్టుకొని సద్వినియోగం చేసుకోవటంలో విఫలమవుతున్నారని చెప్పారు.భారత భారత ప్రభుత్వం ఎంతో గొప్పదని కోట్లాదిమంది ప్రజలు తమ ప్రాణాలను అర్పించి స్వాతంత్రం తెచ్చుకున్నారని దీనిని మనం కాపాడుకోవాల్సిన బాధ్యత ఉందన్నారు.నేటి యువత సక్రమమైన మార్గంలో నడిచి అభివృద్ధికి దోహదం చేసేలా ఉండాలని చెప్పారు.యువత కు ఓటు విలువ తెలుసని దీనిపట్ల అప్రమత్తతను వ్యవహరించి సరైన నాయకులను ఎన్నుకోవాలని ఆయన సూచించారు. పార్లమెంటులో అత్యధికంగా యువతనే ఉండాలని ఇందుకోసం కృషి చేయాలన్నారు. ప్రజాస్వామ్యంను కాపాడేందుకు ప్రతి ఒక్కరిపై ఉందని ఇందుకోసం యువత రాజకీయాల్లోకి వచ్చి సేవలను అందించాలని తెలిపారు. కళాశాల కరస్పాండెంట్ అండ్ సెక్రటరీ కోట అప్పిరెడ్డి మాట్లాడుతూ తమ కళాశాలకు యువత భవిష్యత్తు కోసం నిర్వహిస్తున్న కార్యక్రమాలను కేటాయించడం సంతోషకరమన్నారు.భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ఉపాధి కల్పన శాఖ అధికారి కొండపల్లి శ్రీరామ్ మాట్లాడుతూ దేశం పట్ల యువతకు భిన్నమైన అభిప్రాయం ఉండటం మంచి పరిణామం అన్నారు .ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం అధికారి ఎన్ శ్రీనివాసరావు ,నెహ్రూ యువకాకేంద్ర అధికారి కే భానుచందర్,వికసిత్ భారత్ నోడల్ చైర్మన్,కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ కెవి రమణారావు,పోటీల నిర్వహణ జ్యూరీ అధికారులు ప్రొఫెసర్ సీతారాం,దినేష్, రవికుమార్,కళాశాల అధ్యాపకులు పాల్గొన్నారు.

**ఒక దేశం ఒకే ఎన్నికలకు యువత సై**

దేశవ్యాప్తంగా ఒకే ఎన్నిక లు ఉండాలని యువత స్పష్టం చేసింది. వికసిత్ భారత్ యువ పార్లమెంటులో భాగంగా ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ప పాల్గొన్నారు కళాశాలలో జరిగిన పోటీల్లో అత్యధికులు ఒకే దేశం ఒకే ఎన్నిక ఉండాలని కోరారు.ప్రతి యువతీ యువకులకు మూడు నిమిషాల చొప్పున నిర్వాహకులు సమయాన్నికేటాయించారు. దీంతో వారు మాట్లాడుతూ ఒకేదేశం ఒకేఎన్నిక పై తమ అభిప్రాయాలను నిర్మొహమాటంగా కావాలని స్పష్టం చేశారు. ఇందులో కొద్దిమంది ఒకే దేశం ఒకే ఎన్నిక ఉండాలని తెలపగా మరి కొంతమంది దీనివల్ల నష్టాలే ఎక్కువ ఉంటాయని తెలిపారు. పాలనపరంగా కొన్ని సమస్యలు ఏర్పడే అవకాశాలు ఉంటాయని యువకులు వివరించారు.

## వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలి:రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ బోసు పల్లి వెంకటేశ్వరరావు

**విశాఖపట్నం,డాబా గార్డెన్స్, మార్చ్ 19 (ప్రజాక్షేత్రం):**ఎస్సీ వర్గీకరణలో రెల్లి కులస్తులకు ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని రాష్ట్ర రెల్లి సంక్షేమ సంఘం స్టేట్ సెక్రటరీ బోసు పల్లి వెంకటేశ్వరరావు డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం మధ్యాహ్నం డాబా గార్డెన్స్, ప్రెస్‌క్లబ్లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వ న్యాయం చేస్తుందని రెల్లి కులస్తులందరూ టిడిపికి ఓటు వేశారన్నారు.తెరపైకి ఎస్సీ వర్గీకరణ వచ్చిందని ,ఇందులో తమ రెల్లి కులస్తులకు న్యాయం జరగలేదన్నారు. పవన్ కళ్యాణ్,చంద్రబాబు గెలిస్తే న్యాయం చేస్తారని చూశామని తెలిపారు.ఈ నెల 20 నుండి నల్ల బ్యాడ్జీలు ధరించి ఐదు శాతం రిజర్వేషన్ కల్పించాలని తమ కులస్తులు కార్యక్రమం చేపట్టనున్నారని వెల్లడించారు.ఇందులో భాగంగా అన్ని సంఘాలతో కలిపి జేఏసి ఏర్పాటు చేశామని,ఈ బాధ్యతలను నీలాపు వెంకటేశ్వరరావుకు అప్పగించడం జరిగిందన్నారు. జేఏసీ నాయకులు నీలాపు వెంకటేశ్వరరావు మాట్లాడుతూ రాష్ట్రస్థాయిలో జేఏసీ ద్వారా ముఖ్యమంత్రి, ఉప ముఖ్యమంత్రికి రెల్లి కులస్తుల సమస్యలు తెలియజేస్తున్నామన్నారు. రాష్ట్రంలో నాలుగు శాతం పైగా రెల్లి కులాలు ఉన్నాయని, అన్ని రంగాల్లో అట్టడుగున ఉన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 70 ఏళ్ల క్రితం చేసిన చట్టాలు రెండే కులాలకి ప్రాధాన్యతీస్తున్నాయని తెలిపారు. విద్యా, ఉద్యోగం, ఉపాధి, రాజకీయ రంగంలో రెల్లీలు వెనుకబడి ఉన్నారన్నారు. వర్గీకరణలో న్యాయం చేయాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. సమావేశంలో రెల్లి సంక్షేమ సంఘం నాయకులు కూడా పాల్గొన్నారు.



## కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికలలో ఇచ్చిన హామీలను నెరవేర్చాలి:సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు కె.రామస్వామి

- నిత్యవసర వస్తువుల ధరలను నియంత్రించాలి
- గ్యాస్ పెట్రోల్ డీజిల్ ధరలను జీఎస్టీ పరిధిలోనికి వెంటనే తీసుకురావాలి

**చేవెళ్ల,మార్చి 19(ప్రజాక్షేత్రం):**భారత కమ్యూనిస్టు పార్టీ 100 వసంతాల వారోత్సవాలలో భాగంగా,ఈరోజు రామన్నగూడ గ్రామంలో మైనారిటీ సెల్ జిల్లా అధ్యక్షుడు ఎం డి మక్బూల్ అధ్యక్షతన భారత కమ్యూనిస్టు పార్టీ జెండా ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సిపిఐ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు హాజరై సిపిఐ జెండాను ఎగరవేశారు .ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని అధిక ధరలను నియంత్రించాలని కేంద్ర ప్రభుత్వం పెట్రోల్ డీజిల్ గ్యాస్ ధరలను జిఎస్టి పరిధిలోకి తీసుకో వస్తామన్న కేంద్ర ప్రభుత్వం విఫలమైందని ఇప్పటికైనా జీఎస్టీ పరిధిలోనికి తీసుకురావాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు .కేంద్రంలో మోడీ వచ్చిన తర్వాత నిత్యవసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని పేదవాళ్లు కొనలేని పరిస్థితుల్లో ఉన్నారని రోజురోజుకు ప్రజల యొక్క కొనుగోలు శక్తి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు రాష్ట్ర ప్రభుత్వం కూడా ఆరు గ్యారెంటీలను వెంటనే అమలు చేయాలని కోరారు భారత కమ్యూనిస్టు పార్టీ 99 వసంతాలు పూర్తిచేసుకుని 100వ వసంతంలోకి అడుగుపెట్టిన సందర్భంగా డిసెంబర్ 26 2025 వరకు పార్టీ వారోత్సవాలు ఘనంగా జరుపుకోవాలని గ్రామ గ్రామాన వాడవాడల ఎర్రజెండా ఎరుపెక్కిపోవాలని కార్యకర్తలకు నాయకులకు పిలుపునిచ్చారు.అదేవిధంగా ప్రజా సంఘాల నిర్మాణం కూడా చేపట్టాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి ఎం సత్తి రెడ్డి ఏ ఐ కె ఎం ఎస్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు సుధాకర్ గౌడ్ గీత పని వాళ్ళ సంఘం మండల కార్యదర్శి కృష్ణగౌడ్ ఏఐటీయూసీ మండల అధ్యక్షుడు శివ ఎన్ ఎఫ్ డబుల్ ఐ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ వడ్ల మంజుల ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సభ్యురాలు మీనాక్షి పెంటయ్య యాదగిరి బుచ్చయ్య గ్రామ కార్యదర్శి పాపయ్య బాలయ్య అంజయ్య కృష్ణయ్య నాగేష్ నర్సింలు వెంకటమ్మ సుగుణమ్మ తదితరులు పాల్గొన్నారు.



## ఆశలు బారెడు ఆచరణ మూరెడు ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్

- గత బడ్జెట్ పై శ్వేత పత్రం ప్రకటించాలి.
- ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా బడ్జెట్ సవరించాలి.
- వ్యవసాయ రంగానికి కనీసం 10% కేటాయించకపోవడం శోచనీయం



**నర్సంపేట,మార్చి19 (ప్రజాక్షేత్రం):**రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన మూడు లక్షల నాలుగువేల తొమ్మిది వందల అరవై ఐదు కోట్ల రూపాయలు బడ్జెట్ అంకెల్లో గొప్పగా కనిపిస్తున్నప్పటికీ ఆచరణలో కేటాయింపులను చూస్తే ఎన్నికల హామీలు అమలయ్యే విధంగా లేవని, గత బడ్జెట్ కేటాయింపులపై ఖర్చులపై ప్రభుత్వానికి ఎంత మాత్రం చిత్తశుద్ధి ఉన్న తక్షణమే శ్వేత పత్రం విడుదల చేయాలని అఖిలభారత రైతు సమాఖ్య ఏఐకేఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దారపు రమేష్ డిమాండ్ చేశారు. బుధవారం రోజు రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశపెట్టిన రాష్ట్ర బడ్జెట్ పై పెద్దారపు రమేష్ మాట్లాడుతూ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఎన్నో ఆశాజనకమైన హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చి హామీలను పూర్తిస్థాయిలో అమలు చేయకుండా ప్రజల ఆశలను అడియాశలు చేసిందని ఈ క్రమంలో ఈ బడ్జెట్ లోనైనా హామీలన్నీ అమలయ్యే విధంగా కేటాయింపులు ఉంటాయని ఆశిస్తే ప్రజలకు శఠగోపం పెట్టారని ఆరు గ్యారెంటీలను అరకొర అమలుచేసి ప్రచారా ఆర్భాటం చేస్తున్నారని అలాగే 42 శాతం బీసీలకు రిజర్వేషన్లు కల్పిస్తున్నామని అసెంబ్లీలో తీర్మానం చేసి బడ్జెట్లో మాత్రం అందుకు అనుగుణంగా కేటాయింపులు లేకపోవడం విడ్డూరంగా ఉందన్నారు.రాష్ట్ర అభివృద్ధిలో ప్రధాన భూమిక పోషించే వ్యవసాయ రంగానికి కేవలం 24,439 కోట్లు కేటాయించి చేతులు దులుపుకున్నారని వాస్తవ సాగుదారులకు నేటికీ 2 లక్షల రుణమాఫీ పూర్తిగా అమలు కాదని రైతు భరోసా రైతుల ఎకౌంట్లో పడలేదని ధాన్యానికి క్వింటాకు 500 బోనస్ రైతులందరికీ వర్తింపజేయకపోవడం సిగ్గుచేటు అన్నారు. ప్రకృతి వైపరీత్యాలతో నష్టపోయిన రైతులకు ఎలాంటి పరిహారాన్ని నిధులు కేటాయించకపోవడం అన్యాయం అన్నారు. ఇప్పటికైనా గత బడ్జెట్ ఖర్చులపై శ్వేతపత్రం విడుదల చేసి ఎన్నికలు వచ్చిన హామీలన్నీ అమలయ్యే విధంగా బడ్జెట్ సవరణలు చేయాలని డిమాండ్ చేశారు లేకపోతే ప్రజల నుంచి ప్రతిఘటన తప్పదని హెచ్చరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 వ జయంతిని పురస్కరించుకొని విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం

**ఖమ్మం,మార్చి 19 (ప్రజాక్షేత్రం):**ఖమ్మం నగర స్థానిక ప్రకాష్ నగర్ నందు ప్రొఫెసర్ కే. జయశంకర్ పార్క్ ముందు భారత రాజ్యాంగ నిర్మాత బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి , అత్యున్నతమైన ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహ ఏర్పాటుకు భూమి పూజ కార్యక్రమం అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఘనంగా జరిగింది.ఎన్నో ఏళ్లగా అగ్రవర్ణాల చేతిలో అనగా బడిన బడుగు బలహీన వర్గాలు రాజ్యాధికారం పొందినప్పుడు మాత్రమే స్వాతంత్రం వచ్చిన వేల అని ఆనాడు బాబా సాహెబ్ అంబేద్కర్ ఇచ్చిన ఆసియా సాధన సాధిస్తాం అని అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ అధ్యక్షులు కొల్లి విద్యాసాగర్ అన్నారు.ఎస్సీ , ఎస్టీ,బీసీ,మైనార్టీ ప్రజలు అందరూ కూడా ఉన్నతమైన చదువులు చదువుతూ అన్ని ఉద్యోగ ఉపాధి రాజకీయాలలో కూడా రాణించాలని కోరారు.ఏప్రిల్ 14 నాటికి విగ్రహ పనులు అన్ని పూర్తి చేసి ఇక్కడే 134వ జయంతి వేడుకలు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలియజేశారు.భూమి పూజ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెల్దారిపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ బైరు హరినాథ్ బాబు, కార్పొరేటర్లు కొప్పెర సరిత ఉపేందర్ , గజ్జల లక్ష్మీ వెంకన్న , దొడ్డ నగేష్ , ధనాల శ్రీకాంత్ , ధోనావత్ సరస్వతి , ధనాల కొండయ్య , సిపిఎం పార్టీ ఖమ్మం నగర కార్యదర్శి యర్రా శ్రీను , సీఐటీయూ ఖమ్మం గర నాయకులు భూక్య శ్రీను , నాయిని నరసింహారావు , అంబేద్కర్ జయంతి ఉత్సవ కమిటీ సభ్యులు మాతంగి అనిల్ కుమార్ , అద్దంకి శివప్రసాద్ , మానుకొండ ఉపేందర్ , పల్లెల శ్రీనివాస్ , నారపోగు వెంకటేష్ , కొల్లి ఉమా మహేష్ , ధర్మవరపు వెంకన్న , కంచ పోగు అశోక్ , కొల్లి వెంకన్న , గుండెపోగు చిరంజీవి , మానుకొండ విజయ్ , ఏపూరి కృష్ణ , మానుకొండ గణేష్ , గజ్జి రమణ , ఈదుల కిరణ్ కుమార్ , గొల్లమందల శ్రీకాంత్ , సోషల్ మీడియా ఇన్చార్జి నారా పొంగు అశోక్ తదితరుల తోపాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు యార్ర అప్పారావు , పత్తిపాక రమేష్ , కొప్పెర నరసింహారావు , కోడి లింగయ్య , పణీ కృష్ణ , బాస సైదులు , బిజెపి త్రీ టౌన్ నాయకులు , తురక వాసు , జేసీబీ శ్రీను , చింతల వెంకన్న , ప్రొఫెసర్ జయశంకర్ పార్క్ వాకర్స్ క్లబ్ అధ్యక్షులు పులకల వెంకన్న , వాకర్స్ క్లబ్ గౌరవ సలహాదారులు మీసాల విష్ణుమూర్తి , వాకర్స్ క్లబ్ ఆర్గనైజర్ సెక్రెటరీ కొల్లి విద్యాసాగర్ , వల్లూరి వెంకట్ , ఖమ్మం నగర కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకులు ఎస్.కె బడే మియా , ఎస్.కె మదర్ సాహెబ్ తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.



## రేవంత్ అసమర్థ పాలనకు నిదర్శనం ఈ బడ్జెట్:మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్

- ఆరు గ్యారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే కుట్ర.
- యువ వికాసంలో విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలు.
- తెలంగాణ ప్రజలను నట్టేట ముంచిన బడ్జెట్.



**మంథని,మార్చి19(ప్రజాక్షేత్రం):**కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో ప్రవేశ పెట్టిన రెండో బడ్జెట్ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అసమర్ధ పాలనకు నిదర్శనమని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా విమర్శించారు.ఎన్నికల ముందు వంద రోజుల్లో అమలు చేస్తామన్న ఆరు గారంటీలను తుంగలో తొక్కి కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపడానికి ప్రజాధనం దుర్వినియోగం చేయడానికి బడ్జెట్ లో కేటాయింపులు చేయడం సిగ్గు చేటన్నారు.వంద రోజుల్లో అమలు చేస్తామని హామీ ఇచ్చిన ఆరు గారంటీలను 500 రోజులైనా అమలు చేయకపోగా అందులో పేర్కొన్న అంశాలను తప్పుదారి పట్టించే ప్రక్రియకు ప్రభుత్వం కుట్రలు చేస్తోందన్నారు.ఆరు గారంటీల్లో యువ వికాసం పేరుతో ప్రతి విద్యార్థికి రూ.5 లక్షల విద్యాభరోసా కార్డు ఇస్తామని చెప్పి ఇప్పుడు యువ వికాసం పథకాన్ని కాంగ్రెస్ కార్యకర్తల జేబులు నింపే పథకంగా మార్చారన్నారు.అందులో భాగంగా బడ్జెట్ లో రూ.6 వేల కోట్లు కేటాయించి వాటిని విద్యార్థులకు బదులు కాంగ్రెస్ కార్యకర్తలకు పప్పు,బెల్లంలా పంచిపెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. రూ. 2 లక్షల 90 వేల కోట్ల బడ్జెట్ ప్రవేశ పెట్టిన గత సంవత్సరంలోనే రూ. 70 వేల కోట్ల లోటుందని స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డే ప్రకటించి ఇప్పుడు రూ. 3 లక్షల 5 వేల కోట్లకు ఎలా పెంచారని,గత సంవత్సరంతో పోల్చితే ఇప్పుడు ఆదాయం ఎలా పెరిగిందని ఆయన ప్రశ్నించారు.కొత్తగా రూ. 500 కోట్ల పెట్టుబడి పెట్టడానికి కూడా తన ప్రభుత్వం వద్ద డబ్బులు లేవని బేల మాటలు మాట్లాడిన ముఖ్యమంత్రి ఆరు గారంటీలను అమలు చేయడం మానుకుని రూ. 6 వేల కోట్లు కార్యకర్తలకు పంచడానికి బడ్జెట్ కేటాయించడం ఎంతవరకు సమంజసమన్నారు.ఎవడబ్బ సొమ్మని కాంగ్రెస్ కార్యకర్తలకు పంచుతారని,తెలంగాణ అక్కాచెల్లెళ్లకు ప్రతినెలా ఇస్తా అన్న రూ. 2500 కు బడ్జెట్ లో కేటాయింపులు ఎందుకు చేపట్టలేదని ప్రశ్నించారు.పరిపాలన చేతకాక తెలంగాణ రాష్ట్ర ప్రతిష్టను జాతీయ స్థాయిలో దిగజార్చిన రేవంత్ రెడ్డి ఇప్పటికైనా అబద్ధాల పునాదుల మీద చేస్తున్న పరిపాలనకు ఫుల్ స్టాప్ పెట్టి వాస్తవంలోకి రావాలని కోరారు.అప్పు చేసి పప్పుకూడు రాష్ట్రనికి ముప్పని రేవంత్ రెడ్డి చెప్తే ఇక అతను అబద్ధాలను మానేసి,అప్పులకు తావులేకుండా అసలు సిసలు బడ్జెట్ ప్రవేశ పెడతాడని ఆశించిన ప్రజలకు నిరాశయే ఎదురైందన్నారు.అంకెల గారడీతో ఆరు గారంటీలకు ఎగనామం పెట్టి,రైతులను,విద్యార్థులను,నిరుద్యోగులను,ఆటో డ్రైవర్లను,గిగ్ వర్కర్లను,మహిళలను,ఉద్యోగులను సబ్బండ వర్గాలను నిండా ముంచిన బడ్జెట్ అని ఆయన విమర్శించారు.

## మహిళల ముందడుగుతోనే దేశాభివృద్ధి:విశాఖ నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ

**విశాఖపట్నం,మార్చి 19(ప్రజాక్షేత్రం):**మహిళల ముందడుగుతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని విశాఖ నగర సిపి డాక్టర్ శంఖబ్రత బాగ్చీ తెలిపారు.ముందడుగు9 న్యూస్ ఆధ్వర్యంలో బుధవారం డాబాగార్డెన్స్ అల్లూరి విజ్ఞాన కేంద్రంలో నిర్వహించిన ఉమెన్స్ డే సందర్భంగా వివిధ రంగాలలో ప్రతిభ కనబరిచిన పలువురు మహిళలను అతిధుల చేతుల మీదుగా సత్కరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి సమాజంలో జరుగుతున్న అరాచకాలను దృష్టిలో ఉంచుకుని మహిళలు ఎల్లప్పుడూ జాగ్రత్తగా ఉండాలని కోరారు.మహిళలు చట్టాలపై అవగాహన పెంచుకుంటే వారు తమ హక్కులనే కాకుండా సాటి మహిళల హక్కులను రక్షించడానికి తోడ్పడవచ్చని తెలిపారు. సమాజంలో నేడు మహిళలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఏ సమస్యొచ్చినా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రోజురోజుకూ మహిళలపై




అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలన్నారు. గతంలో ఇంటికే పరితమైన మహిళలు నేడు ఎదురులేని నారీ శక్తిగా మారారని కొనియాడారు. మహిళలు ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు తోడ్పాటు అందించుకోవాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో బ్రహ్మకుమారి సోదరి రమ,దయ హాస్పిటల్ ఫౌండర్ పద్మజ, జనసేన నాయకులు ఇనకోటి కొండలరావు, తెలుగు శక్తి అధ్యక్షులు బివి రామ్, కార్యక్రమ నిర్వాహకులు ముందడుగు9 న్యూస్ మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

## అసెంబ్లీలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింప చేసిన సిఎం రేవంత్ రెడ్డి కి కృతజ్ఞతలు

- మాదిగ, మాదిగ ఉప కులాల 30 ఏళ్ల చిరకాల ఆకాంక్ష
- కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ వీరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్



**చండూరు,మార్చి 19(ప్రజాక్షేత్రం):**ఎస్సీ వర్గీకరణ పోరాటానికి బాసట గా నిలిచి ,భారత రాజ్యాంగ నిర్మాత డా.అంబేద్కర్ సామాజిక న్యాయ స్పూర్తికి అనుగుణంగా,పార్లమెంటరీ పార్టీ ప్రతీపక్ష నేత రాహుల్ గాంధీ ఆలోచనలకు మేరకు ఎస్సీ కులాల్లో అన్ని వర్గాలకి విద్య,ఉద్యోగ రంగాల్లో అవకాశాలు సమాన పంపిణీ ధ్యేయంగా తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీలో ,ఎస్సీ వర్గీకరణ బిల్లు ప్రవేశపెట్టి ఆమోదింపజేసిన తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు, మాదిగల పెద్దన్న సిఎం రేవంత్ రెడ్డి కి మాదిగ విద్యార్థులు, మాదిగ జాతి పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నాం. ఎస్సీ వర్గీకరణ బిల్లు అమలు కోసం కృషి చేసిన ప్రజా ప్రతినిధులు , ప్రత్యేకంగా మంత్రి దామోదర రాజనర్సింహ, ఎమ్మెల్యే వేముల వీరేశం మరియు ఉద్యమాన్ని నడిపిన పెద్దలందరికీ ప్రత్యేక ధన్యవాదాలు అని, , యువత భారత రాజ్యాంగాన్ని కాపాడుకోవడమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి నాయకత్వంలో ముందుకు పోవాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సీ డిపార్ట్మెంట్ నల్గొండ జిల్లా వైస్ చైర్మన్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు కురుపాటి గణేష్ కోరడం జరిగింది.

## పోస్ట్ ఆఫీస్ సేవలు ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలి:సనపల వరప్రసాద్


**మాధవధార,మార్చి 19(ప్రజాక్షేత్రం):**పోస్ట్ ఆఫీస్ సేవలను ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని 50 వార్డ్ టిడిపి అధ్యక్షులు,విశాఖ పార్లమెంటు నియోజకవర్గం అధికార ప్రతినిధి,మురళి నగర్ రెసిడెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షులు సనపల వరప్రసాద్ అన్నారు. గతంలో మురళి నగర్ నుంచి ఏస్టేట్ కు తరలి వెళ్లిపోయిన పోస్ట్ ఆఫీస్ ను ఎంతోమంది నాయకులు,అధికారులు ప్రజల కృషితో మాధవధారకు తీసుకురావడం జరిగింది అన్నారు. మాధవధార పోస్ట్ ఆఫీస్ లో




మొత్తంగా 21 సేవలు అందుబాటులో ఉన్నాయని వాటిని ప్రతి ఒక్కరువినియోగించుకోవాలన్నారు.

## కవిత ముందస్తు ఆలోచన మేరకే బీసీ బిల్లులు: ఆర్జేసి కృష్ణ

**ఖమ్మం,మార్చి 19(ప్రజాక్షేత్రం):**ఎం.ఎల్.సి.కవిత ముందస్తు ఆలోచన మేరకే రాష్ట్ర ప్రభుత్వం రెండు బీసీ బిల్లుల ను ప్రవేశ పెట్టిందని బీసీ సంఘం సీనియర్ నాయకులు గుండాల కృష్ణ అన్నారు.ప్రభుత్వం శాసన సభ లో బీసీ బిల్లు ప్రవేశ పెట్టిన నేపథ్యంలో బుధవారం బీసీ సంఘం జిల్లా నాయకుల సమావేశం ఖమ్మం ఎస్.బి. ఐ.టి.కళాశాల లో జరిగింది.ఈ సందర్భంగా కృష్ణ మాట్లాడుతూ కవిత పోరాట ఫలితంగానే ప్రభుత్వం బీసీలకు రాజకీయ,విద్యా, ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు పెంచడానికి రెండు వేర్వేరు బిల్లు లను పెట్టిందని తెలిపారు.విద్యా, ఉపాది,రాజకీయ రంగాలకు కలిపి ఒకే బిల్లు ప్రవేశ పెడితే బీసీ లకు అన్యాయం జరుగుతుందని వేర్వేరు బిల్లు లను ప్రవేశ పెట్టాల్సిందేనని డిమాండ్ చేసింది కేవలం కవిత మాత్రమేనని గుర్తు చేశారు.బీసీ ల సంఖ్య తక్కువగా చూపినప్పటికీ బీసీ సంఘాల,కవిత ల ఒత్తిడి ఉద్యమం తోనే బీసీ రిజర్వేషన్లు ఒక కొలిక్కి వచ్చాయని తెలిపారు.దీనికి కవిత కు ధన్యవాదాలు తెలిపారు. సంపూర్ణంగా 42 శాతం రిజర్వేషన్లు అమలు అయ్యే వరకు బీసీ లు జాగ్రత్త గా ఉండాలని అన్నారు.రాష్ట్ర ప్రభుత్వంబిల్లు ప్రవేశ పెట్టి చేతులు దులుపుకోకుండా కేంద్ర ప్రభుత్వం బిల్లు ను అమలు చేసేలా బాధ్యత వహించాలన్నారు.ఈ సమావేశంలో బీసీ సంఘం నాయకులు కూరాకుల నాగభూషణం,పగడాల నరేందర్,కోడి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.



# రిజర్వేషన్ బిల్లు కేంద్రానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వం

- రిజర్వేషన్ బిల్లు కేంద్రానికి పంపిన రాష్ట్ర ప్రభుత్వం.
- 42శాతం బీసీ రిజర్వేషన్ బిల్లుకు కేబినెట్ ఆమోదం.
- ఇచ్చిన మాట నిలబెట్టుకున్న కాంగ్రెస్ ప్రభుత్వం
- బడుగు బలహీన వర్గాలకు ప్రభుత్వం పెద్దపీట
- బలహీన వర్గాల పక్షాన మొదటి నుంచి అండగా నిలిచిన పార్టీ కాంగ్రెస్ పార్టీ.
- బషీరాబాద్ మండల అధ్యక్షుడు నర్సింలు వెల్లడి.
- రాజీవ్ యువ వికాసంతో నిరుద్యోగ యువతకు చేయుత.
- పారదర్శకంగా అర్హుల ఎంపిక
- జూన్ 2 న అర్హులకి మంజూరు పత్రాలు జారీ.
- బడ్జెట్లో రూ.6000 కోట్లు కేటాయింపు.
- మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కలల్ నర్సిములు గౌడ్ వెల్లడి



**బషీరాబాద్ మార్చి 19 (ప్రజాక్షేత్రం)**రాష్ట్ర శాసనసభలో ఆమోదం పొందిన బీసీ 42 శాతం రిజర్వేషన్ బిల్లు కేంద్రానికి పంపించారు. కేంద్రం నుంచి ఆమోదం రాగానే రాష్ట్ర ప్రభుత్వం వెంటనే అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు విద్యా ఉద్యోగ రంగాలలో నూతన రిజర్వేషన్ ప్రకారం నియామకాలు చేపడుట్టేలా ప్రభుత్వం ప్రణాళికలు రచిస్తుందని బషీరాబాద్ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నర్సింహులు పేర్కొన్నారు. బుధవారము విలేకరుల సమావేశంలో కలల్ నరసింహులు మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు ప్రకటించిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తుంది. ప్రభుత్వం నిరుపేదలకు అందిస్తున్న సంక్షేమా పథకాల వలన ప్రజలు ప్రభుత్వం పట్ల విశ్వాసం పెరిగిపోవడం చూసి, ప్రతిపక్షాలు దీనిని జీర్ణించుకోలేక పోతున్నా యని ఆక్షేపించారు. అనవసర రాద్ధాంతం చేస్తున్నారని దుయ్యబట్టారు. కాగా ప్రజలందరూ గమనించి, ప్రతిపక్షాల మాటలు నమ్మి మోసపోవద్దని సూచించారు.

**బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల**

నాభా ప్రతిపాదికన రిజర్వేషన్స్ కల్పించాలని సంకల్పంతో కులగనన చేపట్టి , కులగణన నివేదిక ఆధారంగా విద్య ఉద్యోగ రంగాలలో రిజర్వేషన్ ఉండాలని బడుగు బలహీన వర్గాలకు న్యాయం చేయాలని ఉద్దేశంతో కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి డిక్లరేషన్ లో పేర్కొన్న విధంగా బీసీలకు 42% రిజర్వేషన్ శాసనసభలో ప్రవేశపెట్టి ఆమోదం తెలిపింది. దేశ చరిత్రలో 42 శాతం రిజర్వేషన్ కల్పించిన రాష్ట్రంగా తెలంగాణ అవతరించబోతుందని తెలిపారు.

**రాజీవ్ యువ వికాసం**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టనున్న రాజీవ్ యువ వికాసం పథకాన్ని నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలి.ఎస్సీ,ఎస్టీ,బీసీ,మైనార్టీ యువతకు స్వయం ఉపాధి కల్పించేందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,రాష్ట్ర ఐటి,పరిశ్రమలు,శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి,మ్యానిఫెస్టో కమిటీ చైర్మన్ దుద్దిల్ల శ్రీధర్ బాబు నాయకత్వంలో కాంగ్రెస్ ప్రభుత్వం రాజీవ్ యువ వికసం పథకాన్ని ప్రారంభించడం హర్షనీయమని నరసింహులు గౌడ్ అన్నారు. రాజీవ్ యువ వికాస పథకంతో నిరుద్యోగులు ఆర్థికంగా నిలదొక్కుకొని స్వయం ఉపాధి పొందేందుకు మార్గం ఏర్పడుతుందని ఈ పథకం ద్వారా ప్రతి నియోజకవర్గానికి ఐదు వేల మంది చొప్పున రాష్ట్రంలో ఐదు లక్షల మంది నిరుద్యోగులు స్వయం ఉపాధి పొందేందుకు సుమారు ఆరు వేల కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం మంజూరు చేసిందన్నారు.ఒక్కో లబ్ధిదారునికి 4 లక్షల వరకు రుణం మంజూరు చేసి 60 నుంచి 80శాతం వరకూ రాయితీ ఇవ్వడం సంతోషకరం అన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ మరియు మైనార్టీ యువతకు కాంగ్రెస్ ప్రభుత్వం అండగా ఉంటుందని మరొసారి నిరూపితమైందన్నారు.రాజీవ్ యువ వికాస పథకం సోమవారం నుండి ఆన్లైన్ ప్రక్రియ మొదలైందని ఆసక్తి కలిగిన యువత ఏప్రిల్ 5 వరకూ దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.ఏప్రిల్ 6 నుండి మే 31 వరకు అప్లికేషన్ల వెరిఫికేషన్ చేసి అర్హులకు తెలంగాణా ఆవిర్భావ దినోత్సవం జూన్ 2న మంజూరు పత్రాలను ప్రభుత్వం అందజేస్తుంది అన్నారు.నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని ఉపయోగించుకుని ఉపాధి పొంది ఆర్థికంగా ఎదగాలని కోరారు.

## త్రాగునీటి సమస్య పై ఎమ్మెల్యే వెంటనే శ్రద్ధ పెట్టాలి:సిపిఎం

**వలిగొండ,మార్చి 19(ప్రజా క్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ పట్టణంలో త్రాగునీటి సమస్యపై వెంటనే బోవనగిరి ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి ప్రత్యేక చొరవ చూపాలని సిపిఎం మండల కార్యదర్శి సిర్పంగి స్వామి, మండల కార్యదర్శి వర్గ సభ్యులు కూర శ్రీనివాస్, పట్టణ కార్యదర్శి గర్దాస్ నరసింహ డిమాండ్ చేశారు. బుధవారము రోజున వలిగొండ గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు.వారు మాట్లాడుతూ పట్టణములోని సర్వే నెంబర్ 29లో నీటి ఎద్దడి ఏర్పడడంతో ఆ ప్రాంతంలో ఉండే ప్రజలు తీవ్రమైన ఇబ్బందులు పడుతున్నారు అన్నారు.పంట పొలాల బావుల వద్దకు పోయి నీళ్లు తెచ్చుకోవాల్సిన పరిస్థితులు ఏర్పడ్డాయి అన్నారు.తక్షణమే నూతన మోటర్ నిర్మించేందుకు విద్యుత్ లైన్ వేయాలని అన్నారు.అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పనులను వెంటనే పూర్తి చేయాలన్నారు. ఎమ్మెల్యే అనిల్ కుమార్ రెడ్డి వెంటనే పరిష్కారం చోరువచూపి నిధులు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు.12,14 వార్డులో డ్రైనేజీ నిండిపోయి నీరు రోడ్డుపై ప్రవహిస్తుందని ప్రజలు ఇబ్బంది పడుతున్నారని అన్నారు. మల్లెపల్లిలో అసంపూర్తిగా ఉన్న విద్యుత్ దీపాలను పూర్తిస్థాయిలో బిగించాలన్నారు.1,2 వార్డులలో వివిధ చోట్ల పైపులైన్లు ఎక్కడికక్కడ పగిలిపోయి రోడ్లపై నీరు వృధా అయిపోతుందన్నారు. వెంటనే లీకేజీలను అరికట్టాలన్నారు. అన్ని వార్డులలో సీసీ రోడ్ల నిర్మాణం చేపట్టాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కమిటీ సభ్యులు పట్టణ సహాయ కార్యదర్శి నానాచర్ల రమేష్,నాయకులు వేముల లక్ష్మయ్య, కర్నాటి వెంకటేశం,శీలం ఇందిరా,పద్మ,సునీత,మంగమ్మ పాల్గొన్నారు.




## ధాన్యం కొనుగోలు కేంద్రాలను వెంటనే ప్రారంభించాలి

**వలిగొండ,మార్చి 19(ప్రజాక్షేత్రం):**తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం ఏ ఐ కే ఎస్ వలిగొండ మండల 2వ మహాసభలు వేములకొండ గ్రామంలో అంబటి అంజయ్య అధ్యక్షతన జరిగింది.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా రైతు సంఘం జిల్లా సహాయ కార్యదర్శి జక్క దయాకర్ రెడ్డి,సంఘం జిల్లా ఉపాధ్యక్షులు ఎలగందు అంజయ్య,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, జిల్లాలోని పెండింగ్ ప్రాజెక్టులను కావలసిన నిధులను వెంటనే విడుదల చేసి టెండర్లను పిలిచి పనులు ప్రారంభించాలని అన్నారు.వ్యవసాయానికి సాగునీరు అందించాలి,రైతు పండించిన పంటలకు గిట్టుబాటు ధర ఇవ్వాలి, స్వామినాథన్ కమిషన్ను తక్షణమే అమలు చేయాలే అన్నారు,అన్ని రకాల వడ్లకు 500 రూపాయల బోనస్ చెల్లించాలి,వేములకొండ పెద్ద చెరువును కాలువను వెడల్పు చేసి సీసీ వేయాలి అన్నారు. తూములను కలువ వట్లు షట్టర్లు ఏర్పాటు చేయాలి అని అన్నారు.సమితి అధ్యక్షులుగా అంబటి అంజయ్య, ప్రధాన కార్యదర్శిగా నరిగ యాదయ్య, 13 మంది సభ్యుల తో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి యానాల దామోదర్ రెడ్డి ,జిల్లా కార్యవర్గ సభ్యులు బోడ సుదర్శన్, సిపిఐ మండల కార్యదర్శి పోలేపాక యాదయ్య ,జిహెచ్పిఎస్ జిల్లా కార్యదర్శి సలిగంజి వీరస్వామి, మరియు ఎల్లంకి మహేష్ ,ఆకుల శ్రీను, మల్లయ్య, బుంగ చక్రం, ఇతరులు పాల్గొన్నారు.



## వలిగొండలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేసిన కలెక్టర్ హనుమంతరావు

**వలిగొండ,మార్చి 19(ప్రజాక్షేత్రం):**

యాదాద్రి భువనగిరి జిల్లా,వలిగొండ మండల కేంద్రంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుధవారం రోజున యాదాద్రి భువనగిరి జిల్లా కలెక్టర్ హనుమంతరావు ఆకస్మిక తనిఖీ చేశారు.ఈ సందర్భంగా ఆరోగ్య కేంద్రంలో పనిచేసే మానస,సీనియర్ అసిస్టెంట్ వీధులకు హాజరు కాకపోవడం పై ,సీనియర్ అసిస్టెంట్ ఫార్మసిస్ట్ జగదీష్ లకు శోకాజ్ నోటీసులు జారీ చేశారు.వైద్యులు కూడా సమయపాలన పాటించాలని ఆదేశాలు జారీ చేశారు. సమయపాలన పాటించని వారిపై చర్యలు తప్పవని హెచ్చరించారు.అత్యవసర విభాగం సిబ్బంది అందరూ అందుబాటులో ఉండాలని ఆదేశించారు.ఆసుపత్రికి వచ్చిన వారిని ప్రైవేట్ ల్యాబ్ కి పంపిస్తే చర్యలు తీసుకుంటామన్నారు.మార్చి నెలలో 18 ఈడిడి లు ఉండగా, 1 డెలివరీ మాత్రమే చేశారని వాటిని పెంచాలని అన్నారు .ఈ కార్యక్రమంలో వైద్యులు ఆసుపత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన ఉప్పల లింగస్వామి



**నారాయణపురం,మార్చి 19 (ప్రజాక్షేత్రం):**నారాయణపురం గ్రామానికి చెందిన సింగపంగా నరసింహ నిన్న మంగళవారం (1803 2025) రోజున అనారోగ్యం కారణంగా మృతి చెందారు.విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఉప్పల లింగస్వామి ఈరోజు మృతుడి కుటుంబానికి 5,000 రూపాయలు నారాయణపురం మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నర్సింహా, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రాసమల్ల యాదయ్య, రత్తుపల్లి యాదయ్య మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి కుటుంబానికి ఆర్థిక సాయం అందజేశారు.ఈ యొక్క కార్యక్రమంలో చిలుకూరు శ్రీనివాస్ నేత,చిలువేరు పాలా అంజయ్యా, పెద్దగోని కృష్ణయ్య గౌడ్, దూసరి వెంకటేష్ గౌడ్, యువజన కాంగ్రెస్ కార్యదర్శి ఉప్పల నాగరాజు,చింతల సత్యనారాయణ,బద్దుల యాదగిరి యాదవ్,సుక్క రాములు తదితరులు పాల్గొన్నారు.

## హన్మాపూర్ లో వ్యక్తి దారుణ హత్య..!

- కట్టుకున్న భర్తను కడతేర్చిన భార్య
- కన్న కొడుకుని కిరాతకంగా చంపిన తల్లి.
- భార్య తల్లి కలిసి ఓ వ్యక్తిని చంపిన ఘటన పెద్దేముల్ మండలంలో చోటుచేసుకుంది.



**పెద్దేముల్ మార్చి 19(ప్రజాక్షేత్రం):**వికారాబాద్ జిల్లా పెద్దేముల్ మండల పరిధిలోని హన్మపూర్ గ్రామంలో ఓ వ్యక్తి దారుణ హత్యకు గురైన ఘటన పెద్దేముల్ పోలీస్ స్టేషన్ పరిధిలో మంగళవారం చోటుచేసుకుంది. కుటుంబ సభ్యులు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి.. బక్కని శ్రీనివాస్ హన్మాపూర్ గ్రామము.మేము మా తల్లిదండ్రులకు నలుగురము సంతానం. నేను రెండవ వాడిని, నా తర్వాత ఇద్దరు తమ్ముళ్లు పెళ్లి కాకముందే చనిపోయినారు. నాకు అన్న అయినటువంటి బక్కని వెంకటేష్ (33)ఇతనికి 14 సంవత్సరాల క్రితం మా గ్రామానికి చెందినటువంటి సబిత తో వివాహమైనది. వీరికీ ఇద్దరు పిల్లలు లావణ్య 13 సంవత్సరాలు,కిషోర్ 8 సంవత్సరాల పిల్లలు ఉన్నారు. వీళ్ళందరూ కలిసి మా అన్న వెంకటేష్ ఇంట్లో ఉంటున్నారు. వీరితో పాటు మా అమ్మ అయినా లక్ష్మమ్మ మా అన్న వదినలతో వారి ఇంట్లోనే ఇంట్లోనే ఉండేది.అయితే మా అన్న అయినటువంటి బక్కని వెంకటేష్ కు వివాహం అయిన 4,5 సంవత్సరాల నుండి మద్యం త్రాగుటకు బానిస అయ్యి, ప్రతిరోజు మద్యం త్రాగి వచ్చి ఇంట్లో వారితో గొడవ పడుతూ వారిని ఇబ్బంది పెడుతూ ఉండేవాడు. ఇట్టి విషయంపై గతంలో మా గ్రామం హన్మాపూర్ గ్రామ పెద్ద మనుషుల సమక్షంలో కూర్చోబెట్టుకొని మా అన్నకు నచ్చ చెప్పినాము. అయినా తన ప్రవర్తన ఎలాంటి మార్పు రాలేదు. అయితే గతంలో ఒకసారి ఇలాగే మద్యం తాగి వచ్చి ఇంట్లో గొడవ పడగా, మా వదిన సబిత మా అన్నని కొట్టి పడేసి.. ఎవరో కొట్టి పోయినారని మాతో అబద్ధం చెప్పి తప్పించుకుంది. ఈ క్రమంలో మంగళవారం 19 మార్చి నాడు తెల్లవారుజామున ఐదు గంటల సమయంలో, మా అమ్మ లక్ష్మమ్మ మరియు మా వదిన సవిత ఇద్దరు కలిసి తెల్లవారుజామున 4:30 నిమిషాలకు నా ఇంటికి వచ్చి, నాతో వారు మీ అన్న రాత్రి నుండి ఇంటికి రాలేదు, ఇప్పుడు నిద్రలేచి బయటకు వచ్చి చూసేసరికి మీ అన్న రక్తపు మడుగులో పడి ఉండి చనిపోయి ఉన్నాడు అని చెప్పినారు. వెంటనే నేను అక్కడికి వెళ్లి చూడగా మా అన్న రక్తం మడుగులో పడి, కుడి చెవి దగ్గర రక్త గాయాలు అయి ఉన్నాయి. అలాగే నోటి నుండి, ముక్కు నుండి చెవి నుండి రక్తస్రావం అయ్యింది. ఈ సమయంలో మా అమ్మ లక్ష్మమ్మ, మా వదిన సబిత ఇద్దరు అక్కడి నుండి పారిపోయారు. దీంతో మా అన్న మరణం పై మా వదిన సబిత, మా అమ్మ లక్ష్మమ్మ కలిసి కొట్టి చంపినట్లు నాకు అనుమానంగా ఉన్నది అని మృతుడి సోదరుడు శ్రీనివాస్ తెలిపిన వివరాలు ఈ విధంగా ఉన్నాయి. ఈ నేపథ్యంలో కుటుంబ సభ్యులు శ్రీనివాస్ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శ్రీధర్ రెడ్డి వెల్లడించారు.

## మంథనిలో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్ కోయ శ్రీహర్ష

- ఎన్.హెచ్ నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి.
- మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి.



**మంథని,మార్చి 19(ప్రజాక్షేత్రం):**వరంగల్మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు.మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం,కమ్యూనిటీ హెల్త్ సెంటర్,మాతా శిశు ఆరోగ్య కేంద్రం,అడవి సోమనపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు,ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు.జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంథని మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని,రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని,బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు.మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు.పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని,మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు.అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు.ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి.మంజుల తో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు.ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు.ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి విద్యార్థికి తెలుగు,ఆంగ్లం చదవడం ,రాయడం,కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు.ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్,ఇంచార్జి తహసిల్దార్ గిరి,మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్,ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ట్యాంక్ బండ్ పై దొడ్డు కొమురయ్య విగ్రహం ఏర్పాటు చేయాలి

**తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర అధ్యక్షుడు నర్రి స్వామి**



**చౌటుప్పల్,మార్చి 19 (ప్రజాక్షేత్రం):**మునుగోడు నియోజకవర్గంలోని చౌటుప్పల్ పట్టణ కేంద్రంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర స్థాయి కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ముఖ్యఅతిథిగా తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు,లాయర్స్ ఫోరం ఫర్ సోషల్ జస్టిస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ చౌటుప్పల్ కోర్టు బార్ అసోసియేషన్ లైబ్రరీ కార్యదర్శి హైకోర్టు ప్రముఖ న్యాయవాది నర్రి స్వామి కురుమ పాల్గొని మాట్లాడుతూ ఏప్రిల్ 3 తారీఖున దొడ్డి కొమురయ్య జయంతిని పురస్కరించుకొని ప్రభుత్వం ట్యాంక్ బండ్ పైన ఆయన విగ్రహం ఏర్పాటు చేయాలని మరియు స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42% రిజర్వేషన్ అమలు చేసి సామాజిక రాజకీయ స్పృహ ఉండి విద్యావంతులైన యువకులని ప్రజా ప్రతినిధులను చేయాలన్నారు. పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు మెరుగుపరుస్తూ మరుగుదొడ్లనీ నిర్మాణం చేయడంలో కృషి చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ సామాజిక చైతన్య వేదిక రాష్ట్ర నాయకులు ముశాం చంద్రశేఖర్,అచ్చని మనోజ్, కడం పరమేష్,బంగారు వెంకటేష్ రజక,రవి సాగర్ చాపల,పురుషోత్తం, కార్యకర్తలు పాల్గొన్నారు.

## వీరనారి మల్లు స్వరాజ్యం గారికి విప్లవ జోహార్లు

**గట్టుప్పల,మార్చి 19(ప్రజాక్షేత్రం):**గట్టుప్పల మండల కేంద్రంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో మల్లు స్వరాజ్యం మూడవ వర్ధంతిని ఘనంగా నిర్వహించడం జరిగింది.ఈ వర్ధంతి కార్యక్రమానికి సిపిఎం గట్టుప్పల మండల కార్యదర్శి కర్నాటి మల్లేశం ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటంలో బాంచన్ దొర అన్న వాళ్లను బందూకులు పట్టించిన వీరనారి స్వరాజ్యం అని కొనియాడారు.ఈ కార్యక్రమంలో సిపిఎం నాయకులు కర్నాటి సుధాకర్, ముసుకు బుచ్చిరెడ్డి,కర్నాటి వెంకటేశం,పెదగాని నరసింహ, నల్లవెల్లి బిక్షం,పసుపుల చెన్నయ్య,దుబ్బాక సాయిలు, మొద్దు గాలయ్య,అబ్బాయ్య, ఖమ్మం రాములు,కర్నాటి యాదయ్య తదితరులు పాల్గొన్నారు.



## పదో తరగతి విద్యార్థులకు పరీక్షలకు అవసరమయ్యే సామాగ్రిని అందజేసిన రావుల రమేష్

**చదువు ద్వారానే మీ భవిష్యత్తు మారుతుంది**

**గట్టుప్పల్, మార్చి19(ప్రజాక్షేత్రం):**పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వేళ పరీక్షలు రాయడానికి అవసరమైన సామాగ్రిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ తన సొంత నిధులతో సమకూర్చారు.అలాగే విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి వెల్మకన్నె గ్రామానికి, వారి తల్లిదండ్రులకు, వెల్మకన్నె జడ్పీ హెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇలాగే ముందు ముందు కూడా తన సహాయ సహకారాలు అందిస్తానని రావుల రమేష్ తెలిపారు.ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ భీమనపల్లి పారిజాత మారయ్య, శ్రీరాములు, దుర్గయ్య,రమేష్, రిజ్వాన ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.



## గాయపడ్డ వ్యక్తిని పరామర్శించిన పుట్ట మధు

**రామగిరి,మార్చి 19(ప్రజాక్షేత్రం):**రామగిరి మండలం నాగేపల్లి గ్రామానికి చెందిన రాచకొండ శంకర్ తాడిచర్ల ఏఎంఆర్ కంపెనీలో ఆపరేటర్ గా పని చేస్తున్నాడు.ఇటివల డ్యూటీ కి వెళ్తున్న సమయంలో రామయ్య పల్లె స్టేజ్ వద్ద ఇసుక లారీ ఢీకోని శంకర్ కు తీవ్ర గాయాలయ్యాయి.హాస్పటల్ చికిత్స పొందిన అనంతరం నాగేపెల్లి గ్రామంలో విశ్రాంతి తీసుకుంటున్న రాచకొండ శంకర్ ను మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ బుధవారం పరామర్శించాడు.శంకర్ ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు.తన వెంట పలువురు బిఆర్ఎస్ నాయకులు ఉన్నారు.



## భీంగల్ ప్రజలు జట్టక్క పండగలో ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయండి

**-భీంగల్ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ**

**భీంగల్,మార్చి 19(ప్రజాక్షేత్రం):**భీంగల్ పట్టణంలోని సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మార్చి 21 రోజున శుక్రవారం ఉదయం జట్టక్క పండగ నిర్వహించడం జరుగుతుందని,స్థల పరిశీలన చేసి రూట్ మ్యాప్ చేయడం జరిగిందని,కమిటీ సభ్యుల ద్వారా సంఘాలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు.జట్టక్క పండగని చాలా సంవత్సరాల నుంచి జరపలేం కాబట్టి భీంగల్ ప్రజలు తప్పకుండా ప్రతి ఒక్కరు హాజరై పండగని విజయవంతం చేయవలసిందిగా సర్వ సమాజ్ కమిటీ తరపున ఆహ్వానం తెలిపారు.

# పదవ తరగతి పరీక్ష కేంద్రాల వద్ద సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ అమలు:జోగులాంబ గద్వాల జిల్లా ఎస్పీ టి శ్రీనివాస రావు



**జోగులాంబ గద్వాల,మార్చి 19(ప్రజాక్షేత్రం):**జోగుళాంబ గద్వాల్ జిల్లా పరిధిలో జరిగే పదవ తరగతి పరీక్షల నేపథ్యంలో అయా పరీక్ష కేంద్రాల వద్ద మార్చి 21 నుండి ఏప్రియల్ 4 వరకు సెక్షన్ 163 బి ఎన్ ఎస్ ఎస్ యాక్ట్ 2023 (భారతీయ నాగరిక్ సురక్షా సంహిత) అమలులో వుంటుందని జిల్లా ఎస్పీ శ్రీ టి శ్రీనివాస రావు ఐపీఎస్ ప్రకటనలో తెలిపారు. జిల్లా లో 40 పరీక్షా కేంద్రాలలో 7,717 మంది విద్యార్థులు వ్రాసే పదవ తరగతి పరీక్షల సందర్భంగా పరీక్ష కేంద్రాలకు 200 మీటర్ల దూరం వరకు ఐదుగురికి మించి గుంపులుగా వుండరాదని సూచించారు. అదేవిధంగా ఏలాంటి సభలు, సమావేశాలు ,ర్యాలీలకు, మైకులు,డిజేలతో ఉరేగింపులు, ధర్నాలు, ప్రచారాలు నిర్వహించరాదని పెర్కొన్నారు.పరీక్ష సమయంలో పరిసరాలలోని ఇంటర్నెట్ సెంటర్స్,జిరాక్స్ షాపులు,స్టేషనరీ దుకాణాలు మూసివేయాలని సూచించారు. పరిక్ష సమయంలో ఎటువంటి ఆటంకాలు జరగకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా 163 సెక్షన్ అమలు చేస్తున్నట్లు జిల్లా ఎస్పీ తెలిపారు.ఈ నేపథ్యంలో వివిధ వర్గాల ప్రజలు, రాజకీయ పార్టీలు,వివిధ సంఘాల నాయకులు పోలీసులకు సహకరించాలని సూచించారు. అదేవిధంగా ట్రాఫిక్ ఆంతరాయం కలగకుండా ట్రాఫిక్ పోలీసులు పటిష్టమైన చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. పరీక్షా కేంద్రాల పరిసర ప్రాంతాలలో పోలీస్ పెట్రోలింగ్ పార్టీలను నియమించినట్లు తెలిపారు.ఎటువంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసేందుకు నిఘాను నియమించి సమాచారం సేకరించేలా చర్యలు తీసుకున్నట్లు తెలిపారు.నిబంధనలు అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలున తీసుకోవడం జరుగుతుందని తెలిపారు.

# ఎల్ఓసి అందజేత



**ఇల్లంతకుంట మార్చి 19(ప్రజాక్షేత్రం):**మండలంలోని పెద్దలింగాపూర్ గ్రామానికి చెందిన కీర్తి రాజు అనే నిరుపేద యువకుడు గత కొన్ని నెలలుగా కిడ్నీ సంబంధిత వ్యాధితో తీవ్రంగా బాధపడుతున్నాడు. దీంతో రాజు కుటుంబ సభ్యులు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకుడు కేతిరెడ్డి నవీన్ రెడ్డి దృష్టికి తీసుకురావడంతో వెంటనే నవీన్ రెడ్డి మనకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణకి విషయాన్ని తెలిపారు. ఆయన అసెంబ్లీలో బిజీగా ఉన్న తక్షణమే స్పందిస్తూ రాజును హైదరాబాదులోని నిమ్స్ లో అడ్మిట్ చేయాలని తెలిపారు. వైద్యులు రెండు కిడ్నీలు చెడిపోయి తీవ్రంగా అనారోగ్యంగా ఉన్నాడని తెలపడంతో వెంటనే ఎమ్మెల్యే రూపాయలు 2 లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసిని అందజేశారు. మాజీ ఎంపీపీ గుడిసె ఐలయ్య సమక్షంలో నిమ్స్ హాస్పిటల్లో ఎల్ఓసిని అందజేశారు. ఈ కార్యక్రమంలో కీర్తి వేణు, మాజీ సర్పంచ్ పల్లే రాజశేఖర్ లు ఉన్నారు. అడగగానే వెంటనే స్పందించి 2లక్షల 50 వేల ఎల్ఓసిని మంజూరు చేసిన మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపెల్లి సత్యనారాయణకి రాజు కుటుంబ సభ్యులు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.


# బీజేపీ నూతన స్టేట్ కౌన్సిల్ మెంబర్ బసగల రాములు గౌడ్ కు గౌరవ సత్కారం



- **శాలువాలతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన పార్టీ నేతలు**
- **బీజేపీ బలోపేతంలో కొత్త శక్తిని తీసుకువచ్చే నాయకత్వం.**

**శంకర్ పల్లి మార్చి 19(ప్రజాక్షేత్రం):**భారతీయ జనతా పార్టీ నూతనంగా స్టేట్ కౌన్సిల్ మెంబర్‌గా ఎన్నికైన బసగల రాములు గౌడ్ ని బుధవారం వారి నివాసంలో, బీజేపీ చేవెళ్ల మండల అధ్యక్షులు అత్తిలి అనంతరెడ్డి, శంకర్ పల్లి మండల అధ్యక్షులు లీలావతి బయానంద్, బీజేపీ యువ నాయకులు డాక్టర్ వైభవ్ రెడ్డి, సీనియర్ నాయకులు ఎల్. ప్రభాకర్ రెడ్డి, రంగారెడ్డి జిల్లా కౌన్సిల్ సభ్యులు వాసుదేవ్ కన్నా, శంకర్ పల్లి మున్సిపల్ అధ్యక్షులు దయాకర్ రెడ్డి, బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఇంద్రసేనారెడ్డి తదితరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బీజేపీ నాయకులు మాట్లాడుతూ, " బసగల రాములు గౌడ్ నాయకత్వం బీజేపీకి మరింత బలం తెచ్చిపెడుతుంది. ఆయన అనుభవం, కార్యాచరణ పార్టీ విస్తరణకు దోహదపడుతుంది" అని అభిప్రాయపడ్డారు. పార్టీ నిర్మాణంలో, ప్రజల సమస్యల పరిష్కారంలో ఆయన మరింత శక్తివంతంగా పని చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో మండల మాజీ కార్యదర్శి మున్నూరు శ్రీకాంత్, ఏఎంసీ మాజీ అధ్యక్షులు పరమేశ్వర్ రెడ్డి, న్యాయవాది చేకూరి ప్రవీణ్, శ్రీకాంత్ రెడ్డి, భార్గవ్ రెడ్డి, జయసింహా రెడ్డి, దండు రామ్మోహన్, ప్రవీణ్, గాజులగూడెం నరసింహ, దళిత మోర్చా మాజీ అధ్యక్షులు గాలయ్య, ఎంకేపల్లి గ్రామ అధ్యక్షులు టీ. కరుణాకర్ గౌడ్ తదితరులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.

# బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై సీఎం రేవంత్ రెడ్డి కృషి చారిత్రాత్మకం... సురేష్ యాదవ్



**మాడుగుల పల్లి మార్చి 19 (ప్రజాక్షేత్రం):**స్థానిక విద్య,ఉద్యోగ రంగాలలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల సాధనకై తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేస్తున్న కృషి చారిత్రాత్మక మని బీసీ విద్యార్థి సంఘం నల్గొండ జిల్లా అధ్యక్షులు కొర్ర పిడత సురేష్ యాదవ్ పత్రిక ప్రతినిధులకు తెలియజేశారు. బుధవారం స్థానిక మండలకేంద్రంలో సమావేశంలో మాట్లాడుతూ సోమవారం అసెంబ్లీలో బీసీలకు స్థానిక విద్య, ఉద్యోగ రంగాలలో 42 శాతం రిజర్వేషన్లకు సంబంధించిన ముసాయిదా బిల్లులకు తెలంగాణ శాసన సభ ఆమోదానికి కృషి చేసిన సీఎం రేవంత్ రెడ్డి తోపాటుగా అన్ని రాజకీయ పార్టీల ప్రజా ప్రతినిధుల ఆమోదంతో పాటుగా స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కు ధన్యవాదాలు తెలియజేశారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల ముందు విడుదల చేసిన ఎన్నికల మ్యానిఫెస్టోలో ఏ అంశాలు ప్రస్తావించారో అవే అంశాలు కాంగ్రెస్ పార్టీ ప్రతిష్టాత్మకంగా ఒక్కొకటి గా వాటి అమలుకి కృషి చేస్తున్న తీరు ప్రశంసనీయమని భవిష్యత్తులో రేవంత్ రెడ్డి నాయకత్వములో తెలంగాణ నుండే గొప్ప సాంఘీక విప్లవం రాబోతుందని బడుగు, బలహీన వర్గాలకు అది ఎంతో మేలు చేస్తుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా బీసీ జేఏసీ వివిధ కుల సంఘాల నాయకులు, తదితరులు పాల్గొనడం జరిగింది.

# పదవ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలి

- **పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
- **మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 వరకు 10వ తరగతి పరీక్షల నిర్వహణ.**
- **10వ తరగతి పరీక్షల కోసం 41 పరీక్షా కేంద్రాల ఏర్పాటు.**
- **జిల్లాలో ఎక్కడా మాస్ కాపీంగ్ జరగకుండా చూడాలి.**
- **10వ తరగతి పరీక్షల నిర్వహణ పై రివ్యూ నిర్వహించిన జిల్లా కలెక్టర్**



**పెద్దపల్లి,మార్చి19(ప్రజాక్షేత్రం):** జిల్లాలో 10వ తరగతి పబ్లిక్ పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు.బుధవారం కలెక్టర్ సమీకృత కలెక్టరేట్ లో 10వ తరగతి పరీక్షల నిర్వహణ పై సంబంధిత అధికారులతో సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ కోయ మాట్లాడుతూ మార్చి 21 నుంచి ఏప్రిల్ 4 ఉదయం 9.30 గంటల నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు జరిగే 10వ తరగతి పరీక్షలను ప్రశాంతంగా నిర్వహించాలని అన్నారు.పరీక్షల నిర్వహణకు వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పని చేయాలని అన్నారు.10వ తరగతి పరీక్షలకు హాజరయ్యే సుమారు 7 వేల మంది విద్యార్థుల కోసం 41 పరీక్ష కేంద్రాలను సిద్ధం చేశామని తెలిపారు.పరీక్ష కేంద్రాల వద్ద నిరంతర విద్యుత్ సరఫరా ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని,విద్యార్థులకు పరీక్ష హాల్స్ లో త్రాగు నీరు అందించాలని,పరీక్ష కేంద్రాలకు త్రాగునీటి సరఫరా ఉండే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.పరీక్షల నేపథ్యంలో విద్యార్థుల సౌకర్యార్థం రవాణా కోసం పరీక్షకు సకాలంలో హాజరయ్యే విధంగా అనుకూలంగా ఆర్టీసీ బస్సులు నడపాలని,ముఖ్యంగా గ్రామీణ ప్రాంతాల్లో అధిక శ్రద్ధ వహించాలని,ఉదయం పూట ప్రత్యేక బస్సులను నడపాలని తెలిపారు. ప్రతి పరీక్ష కేంద్రం వద్ద ఓఆర్ఎస్ ప్యాకెట్లు,కనీస మందులతో పారా మెడికల్ సిబ్బంది,ఆశా కార్యకర్తలు అందుబాటులో ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని ఆయన వైద్య శాఖ అధికారులను ఆదేశించారు. పరీక్షా కేంద్రాల్లో పారిశుద్ధ్య నిర్వహణ పర్యవేక్షించాలని సూచించారు. జిల్లాలోని పరీక్ష కేంద్రాలలో ఎక్కడ మాస్ కాపీంగ్ జరగకుండా జాగ్రత్త వహించాలని అన్నారు.ప్రశ్న పత్రాల తరలింపుకు అవసరమైన పోలీసు భద్రత ఉండే విధంగా చూడాలని అన్నారు.పరీక్షలు ముగిసిన తర్వాత పోస్టల్ డిపార్ట్మెంట్ ద్వారా సమాధాన పత్రాల పంపుటకు కట్టుదిట్టమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ తెలిపారు.ఈ సమావేశంలో జిల్లా విద్యాశాఖ అధికారి డి.మాధవి,సంబంధిత,ఇతర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్స్ ను వెంటనే సరి చేయాలి:పెద్దపల్లి అదనపు కలెక్టర్ అరుణ శ్రీ



**రామగుండం,మార్చి19(ప్రజాక్షేత్రం):**ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్స్ ను వెంటనే సరి చేయాలని అదనపు కలెక్టర్ (లోకల్ బాడీస్) అరుణ శ్రీ అన్నారు.బుధవారం రామగుండం నగర కార్పొరేషన్ పరిధిలో విస్తృతంగా పర్యటించారు.నగరంలోని 11వ డివిజన్, 3వ డివిజన్ లో ఉన్న అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ వ్యవస్థను అదనపు కలెక్టర్ పరిశీలించి ప్రమాదకరంగా ఉన్న మ్యాన్ హోల్స్ ను వెంటనే సరి చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.గోదావరిఖని ప్రశాంత్ నగర్ లోని మల్కాపూర్ చెరువును అదనపు కలెక్టర్ పరిశీలించారు.చెరువుకు ఇరువైపులా పెరిగిన పిచ్చి మొక్కల నిర్మూలనకు చర్యలు తీసుకోవాలని తెలిపారు.ప్రభుత్వ ఆదేశాల ప్రకారం మల్కాపూర్ చెరువు అభివృద్ధికి కృషి చేయాలని అన్నారు.అనంతరం రామగుండం పోలీస్ కమిషనర్ ను కలిసి ఆస్తి పన్ను వసూలు పై చర్చించారు.ఈ కార్యక్రమంలో రామగుండం కార్పొరేషన్ డిప్యూటీ కమిషనర్ వెంకటస్వామి,ఈఈ రామణ్,సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# పద్మశ్రీ మందకృష్ణ మాదిగ గారికి మాదిగ జాతి రుణపడి ఉంటుంది.

- **ఎస్సీ వర్గీకరణ కు అసెంబ్లీ లో ఆమోదం పొందడం మాదిగల పోరాట విజయం.**
- **మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం.**
- **స్వీట్ల పంపిణీ తో సంభరాలు.**
- **నల్ల చంద్ర స్వామి మాదిగ.**



**యాదాద్రి భువనగిరి మార్చి 19(ప్రజాక్షేత్రం):**స్థానిక యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూర్ (యం) మండల కేంద్రంలో భువనగిరి మోత్కూర్ ప్రదాన రహదారి వద్ద ఎమ్మార్పీఎస్ ఎంఎస్పి ఆధ్వర్యంలో మహా జననేత వర్గీకరణ సాధకుడు 30 ఏళ్ల సుదీర్ఘ పోరాట యోధుడు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం, స్వీట్ల పంపిణి సంబరాల కార్యక్రమాలు నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మార్పియస్ రాష్ట్ర నాయకులు ఎంఎస్పీ జిల్లా అధ్యక్షులు నల్ల చంద్ర స్వామి మాదిగ, హాజరై మాట్లాడుతూ ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన కోసం గత 30 సంవత్సరాలుగా మహా జననేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ అలుపెరుగని పోరాటం చేసి వర్గీకరణ సాధించడం జరిగింది. నిన్న తెలంగాణ అసెంబ్లీలో తెలంగాణ రాష్ట్రం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎస్సీ రిజర్వేషన్ ల వర్గీకరణ బిల్లును ఆమోదింప చేయడం గర్వించదగ్గదని వారికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఏదేమైనా వర్గీకరణ సాధకుడు మందకృష్ణ మాదిగ ఉద్యమ ఫలితంగానే ఈ జాతికి ఫలాలు అందాయని ఫలాలు అందుతున్నాయని అంత గొప్ప మహోన్నతమైన నాయకుడు మందకృష్ణ మాదిగ అని ఆయనకు మాదిగ జాతి పక్షాన పాదాభివందనాలు తెలియజేస్తూ జాతీ యావత్ మందకృష్ణ మాదిగ అన్నకు రుణపడి ఉందని కొనియాడారు. ఉద్యమంలో ప్రాణాలు అర్పించిన మాదిగ అమరులకు జాతీ రుణపడి ఉంటుందని అన్నారు. అదే విధంగా గత 30 ఏళ్లుగా మా జాతి ఉద్యమానికి సహకరించిన అన్ని వర్గాల ప్రజలకు వ్యాపారవేత్తలకు, రాజకీయ నాయకులకు, మానవతావాదులకు, మీడియా పెద్దలకు, సామాజిక వాధులకు మాదిగ దండోరా పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నాం అని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ఎంఎస్పీ నాయకులు మండల ఇంచార్జీ మందుల లింగ స్వామి మాదిగ, మండల కన్వీనర్ పందుల భిక్షపతి మాదిగ, మండల నాయకులు గురుకు యాదగిరి మాదిగ, గంధమల్ల శివశంకర్ మాదిగ, గజ్జెల్లి పవన్ మాదిగ, గంధమల్ల గణేష్ మాదిగ, దుర్గ ప్రసాద్ మాదిగ, బీసి నాయకులు ఆర్ నారాయణ నాయిబ్రాహ్మణ, మైనార్టీ నాయకులు మజీద్ మరియు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం



**బషీరాబాద్ మార్చ్ 19 (ప్రజాక్షేత్రం)**మండల కేంద్రంలో అంబేద్కర్ విగ్రహం దగ్గర బుధవారము రాష్ట్ర శాసనసభలో ఎస్సీ వర్గీకరణ బిల్లు ఏకగ్రీవంగా ఆమోదం తెలిపిన సందర్భంగా ఎమ్మార్పీఎస్ నాయకులు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్థానిక ఎమ్మెల్యే బుయ్యాన్ని మనోహర్ రెడ్డి, రాష్ట్ర ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మందకృష్ణ మాదిగ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ... గత 30 సంవత్సరాలుగా సాగించిన పోరాటం, ఎన్నో ఏళ్ల కల కాంగ్రెస్ ప్రభుత్వంతో సాధ్యమైందని అన్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ప్రభుత్వం స్పందించి, ఈ బిల్లును ఆమోదం తెలపడం ప్రభుత్వనికి ఉన్న చిత్తశుద్ధిని తెలియజేస్తుందని అభివర్ణించారు. ఈ కార్యక్రమంలో బాలకృష్ణ, నర్సింలు, కృష్ణ, నర్సింలు,మల్లికార్జున్, రాము నాయక్,అంజిలప్ప, వెంకటప్ప, వివిధ గ్రామాల నుంచి వచ్చిన నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ఎంఆర్సిబి చందానగర్ బ్రాంచ్ చైర్మన్ తక్కెలపల్లి సత్యనారాయణ రావు స్పందన ఎక్సలెన్స్ అవార్డు.



శేరిలింగంపల్లి మార్చి 19(ప్రజాక్షేత్రం):గత 25 సంవత్సరాలుగా ఎంఆర్సిబి ద్వార, నాణ్యమైన, రుచికరమైన, ఆహారాన్ని ప్రజలకి అందిస్తూ, ప్రజల మన్ననలు పొందారు చందానగర్ బ్రాంచ్ చైర్మన్ తక్కెలపల్లి సత్యనారాయణ రావు. ఎన్నో సామాజిక సేవ కార్యక్రమాలను నిర్వహిస్తూ సొసైటీలో తన వంతు బాధ్యతగా పలువురికి ఆదర్శంగా నిలుస్తూ అందరి మన్ననలు పొందారు. వృద్ధాశ్రమాల ద్వారా అనాదలకు, వృద్ధులకు, తన వంతు సహాయం చేస్తున్నారు. అంతే కాక తన దగ్గర పని చేసే 23 మంది పని వారికి వివిధ ప్రాంతాలలో ఎంఆర్సిబి శాఖలు ఏర్పాటు చేసి వారికి జీవన ఉపాధి కల్పించారు. ఇన్ని రకాల సేవలను అందిస్తున్నందుకు గుర్తించి భారత మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్య నాయుడు చేతుల మీదుగా స్పందన ఎక్సలెన్స్ అవార్డును అందుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ నటుడు మాజీ పార్లమెంటు సభ్యులు మాగంటి మురళీ మోహన్, సినిగేయ రచయిత చంద్రబోస్, తదితరులు పాల్గొన్నారు.

# నీతి ఆయోగ్ సౌజన్యంతో ఏపి ఎం ఎస్ ఎం ఈ వర్క్ షాప్ ప్రారంభించిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్

**విశాఖపట్నం,మార్చి 19(ప్రజాక్షేత్రం):**పెట్టుబడిదారులకు అన్ని అనుమతులు ఓకే చోట వచ్చేలా కొత్త విధానం తీసుకువచ్చినట్టు ఏం ఎస్ ఏం ఈ మంత్రి కొండపల్లి శ్రీనివాస్ తెలిపారు.ఈ మేరకు బుధవారం బీచ్ రోడ్డులోని డిస్ట్రిక్ట్ ఇండస్ట్రస్ సెంటర్ జనరల్ మేనేజర్ వి.ఆది శేషు ఆధ్వర్యంలో నీతి ఆయోగ్,ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సంయుక్తంగా ఎంఎస్ఎంఈ డెవలప్మెంట్ కార్పొరేషన్ వర్క్‌షాప్ 'ఎగుమతిఆధారిత వృద్ధి మరియు ఆవిష్కరణల కోసం ఎంఎస్ఎంఈలను సాధికారత 'సదస్సు నోవాటెల్‌లో వి కన్వెన్షన్ హాల్ లో జరిగింది.ఈ వర్క్ షాప్ ను ముఖ్యఅతిథిగా విచ్చేసిన మంత్రి కొండపల్లి శ్రీనివాస్ ప్రారంభించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ఉత్తమ అధికారుల సౌజన్యంతో అనుమతులు వేగవంతంగావచ్చేలాపని చేస్తున్నాం అని తెలిపారు.పి3 విధానం అమలు జరుపుతున్నామని, పి4 విధానాన్ని వేగంగా తీసుకుని వెళ్ళడానికి సిఎం చంద్రబాబు కృషి చేస్తున్నారని కోనియాడారు.ప్రైవేటు ల్యాండ్ ఇండస్ట్రియల్ పార్క్ మారుస్తున్నామని,గ్రీన్, ఆరంజ్,రెడ్ ఇండస్ట్రియల్ పార్కులు, అనేక సౌకర్యాలు ఉంటాయని వివరించారు.అదేవిధంగా ఏం ఎస్ ఏం ఈ పార్క్ లు నిర్మిస్తున్నామని, ఇప్పటికే ప్రదేశాలు గుర్తించాం అని తెలిపారు. నీతి అయోగ్ సూత్రాలు పాటిస్తూ వికసిత ఆంధ్ర నినాదం తీసుకుని వెళ్తున్నాం అని ఆనందం వ్యక్తం చేశారు. అగ్రికల్చర్, మానుఫాక్చర్, సర్వీస్ లను ఈ రంగాల్లో అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. వ్యవసాయ పరంగా ఆంధ్ర ప్రదేశ్ కు నదులు ఉండడం వల్ల మెండుగా అవకాశాలున్నాయని, తయారీ రంగంలో కూడా మంచి అవకాశాలున్నాయన్నారు. సేవల రంగంలో సాంకేతిక వినియోగించి ముందుకు సాగు తున్నాం అని, సిఎం చంద్రబాబు రాష్ట్రాన్ని మాత్రమే కాదు మండల స్థాయిలో కూడా విజన్ డాక్యుమెంట్ సిద్దం చేసి పని చేస్తున్నామన్నారు. నీతి అయోగ అధికారి సంజిత్ సింగ్. జిల్లా కలెక్టర్ ఎం ఎన్ హరింద్ర ప్రసాద్, ఎంఎస్ఎంఈ చైర్మన్ తమ్మిరెడ్డి శివశంకర్ ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# ప్రజల దాహార్తిని తీర్చిన ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



**మునుగోడు,మార్చి 19(ప్రజాక్షేత్రం):**వేసవి కంటే ముందే నీటి దాహార్తి ఏర్పడిందని విషయాన్నీ గౌరవ ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి దృష్టికి తీసుకవెళ్లిన వెంటనే స్పందించారు.రామకృష్ణ పురం గ్రామానికి బోర్ బండిని పంపించి బోర్ వేయించారు. ఎమ్మెల్యే ప్రత్యేక చొరవతో వేసిన బోరు విజయవంతం కావడంతో నీటి సమస్య పరిష్కారం అయ్యింది.ఆ గ్రామస్తుల నీటి దాహార్తి తీరింది.ఎమ్మెల్యే కృషితో నీటి సమస్య పరిష్కారం కావడంతో ఆ గ్రామస్థులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో పాల్వాయి జితేందర్ రెడ్డి,మాజీ కో ఆప్షన్ మెంబర్ ఎండి అన్వర్,మాజీ సర్పంచ్ మిర్యాల వెంకన్న,మునుగోడు పట్టణ అధ్యక్షుడు సాగర్ల లింగస్వామి,పందుల భాస్కర్ బీసం గంగరాజు,గ్రామస్తులు పాల్గొన్నారు

# రోడ్డు ప్రమాదంలో యువకుడి మృతి



**శంకర్ పల్లి, మార్చి 19(ప్రజాక్షేత్రం):** శంకర్ పల్లి మున్సిపాలిటీ పరిధిలో బుధవారం రాత్రి 01 గంటల సమయంలో హర్ష వర్దన్ రెడ్డి (30) పిల్లిగుండ్ల గ్రామ నివాసి, సుబిషి కనస్ట్రక్షన్ శంకరపల్లి లో సైటు ఇంజినీరుగా పనిచేస్తూ తిరిగి ఇంటికి తన ద్విచక్ర వాహనం పైన వెళ్తున్న సమయంలో బుల్కాపూర్ రైల్వే అండర్ పాస్ దాటగానే గుర్తు తెలియని వాహనం వెనకవైపు నుండి ఢీ కొనడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి రోడ్డు డివైడర్ కి ఢీ కొనడంతో తలకి మరియు ఇతర శరీర బాగాలకు బలమైన గాయాలు తగలటంతో, చికిత్స కోసం ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గ మధ్యంలోనే చనిపోయాడు. ఇట్టి విషయమై మృతని సోదరుడు ధృవ తేజ రెడ్డి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేపట్టినారు. ఇట్టి సందర్భంగా ద్విచక్ర వాహణదారులంతా హెల్మెట్ తప్పని సరిగా దరించాలని శంకరపల్లి సి ఐ శ్రీనివాస్ గౌడ్ తెలిపారు.

# మాదిగల ఆకాంక్ష...దశాబ్దాల కల నెరవేరింది

- మాదిగల ఆకాంక్ష...దశాబ్దాల కల నెరవేరింది
- ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగకు పాలాభిషేకం.
- వర్గీకరణం పోరాటంలో అసువులు బాసిన మాదిగ అమరవీరులకు నివాళులు.



**నిజామాబాద్ మార్చి 19(ప్రజాక్షేత్రం):** ఆర్మూర్ పట్టణ కేంద్రంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి అనంతరం మందకృష్ణ మాదిగ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించే సంబరాలు ఈ సందర్భంగా ఎమ్మార్పీఎస్ నియోజకవర్గ ఇన్చార్జ్ మైలారం బాలు మాదిగ మాట్లాడుతూ 30 ఏళ్ల మాదిగల ఆకాంక్ష నెరవేరిందని పేర్కొన్నారు. ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సుదీర్ఘ పోరాటం తర్వాత గత ఏడాది ఆగస్టు ఒకటో తేదీన సుప్రీంకోర్టు ఎస్సీ వర్గీకరణ పైన తీర్పునివ్వడం, ఏక సభ్య కమిషన్ రాష్ట్ర వ్యాప్తంగా అధ్యయనం చేసి సుమారు 6 నెలల తర్వాత నిన్న తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టి, ఏకగ్రీవంగా ఆమోదించడాన్ని స్వాగతిస్తున్నామని అన్నారు. మాదిగ అమరుల త్యాగాల ఫలితం,ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మంద కృష్ణ మాదిగ పోరాటం, ఎమ్మార్పీఎస్ కార్యకర్తల శ్రమ వల్లనే వర్గీకరణ జరిగిందని ఆయన పేర్కొన్నారు.1994లో ఏర్పాటైన ఎమ్మార్పీఎస్ ఉద్యమం నేడు దేశ చరిత్రలో కీలక అధ్యయనాన్ని నెలకొల్పిందని పేర్కొన్నారు. దండోరా ఉద్యమం సమాజంలో అన్ని వర్గాలకు అండదండలుగా నిలిచిందని అన్నారు. దశాబ్దాల పోరాటంలో రాజకీయ పార్టీలు, ప్రజాస్వామిక వాదులు అండగా నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలియజేశారు. రానున్న రోజుల్లో ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ తీసుకునే భవిష్యత్ కార్యాచరనలో క్రియాశీలక పాత్ర పోషిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి శ్యామ్ మాదిగ, మాజీ కౌన్సిలర్ రింగుల భూషణ్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు మైలారం రాము, మండల ప్రధాన కార్యదర్శి నూతుపల్లి సంతోష్, జిల్లా సీనియర్ నాయకులు నాగం ప్రదీప్, అరుంధతి నగర్ ఎంఆర్పిఎస్ శాఖ అధ్యక్షులు జంగం గోపి, మండల సలహాదారులు రాజ గంగారం, ఎంఆర్పిఎస్ సీనియర్ నాయకులు సంకేపల్లి విప్లవ్, ఎమ్మెస్ ఎఫ్ కనకా శ్రీదీప్, ఎక్స్ ఎంపిటిసి సాయన్న, రాజలింగం, ఇందూరు నవీన్, బుసొల్ల గంగాధర్, నడిపి గంగారం రవి, సంతోష్ పలు గ్రామాల నాయకులు పాల్గొన్నారు.

## పాములపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలి.

**సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నా**

**మాడుగులపల్లి మార్చి 19(ప్రజాక్షేత్రం):** పాములపాడు గ్రామానికి బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం పార్టీ మండల కార్యదర్శి రొండి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా బుధవారం నాడు పాములపాడు గ్రామంలోని సెంటర్లో గ్రామస్తులు, సిపిఎం పార్టీ నాయకులతో కలిసి ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టినప్పటికీ గ్రామాలలో బస్సు వెళ్లే పరిస్థితి లేదన్నారు. ముఖ్యంగా మాడ్గులపల్లి మండలంలోని ఆగామోత్కూర్, చిరుమర్తి,పోరెడ్డి గూడెం, పాములపాడు వరకు ఒక్క సర్వీస్ కూడా బస్సు సౌకర్యం లేకపోవడంతో మహిళలు, రైతులు, విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు అని ప్రగల్భాలు పలుకుతున్నప్పటికీ ఏ గ్రామానికి కూడా కనీసం ఒక్క సర్వీస్ కూడా బస్సు సౌకర్యం లేని పరిస్థితి ఉందన్నారు. కేవలం హైవేల మీదనే బస్సులు నడపడం ద్వారా ప్రభుత్వానికి ఆదాయం వచ్చేది చూసుకుంటున్నారు గానీ గ్రామాలలో సామాన్య ప్రజలు పడుతున్న ఇబ్బందులను వాళ్ళు అర్థం చేసుకోలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. డిపో మేనేజర్ కి పలుమార్లు విన్నవించుకున్నప్పటికీ బస్సు సర్వీసులను పంపించే పరిస్థితి లేదన్నారు. గతంలో కూడా సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పలుమార్లు డిపో మేనేజర్ ను అడిగినప్పటికీ రోడ్డు పని జరుగుతున్నది అని చెప్తూ కాలం వెళ్లదీస్తున్నారు తప్ప బస్సు సౌకర్యం పంపించే ప్రయత్నం చేయడం లేదు ఇది సిపిఎం పార్టీ తీవ్రంగా ఖండిస్తున్నదని తెలిపారు వెంటనే పాములపాడు బస్సు సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో బస్సు డిపో ఎదుట పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ మండల కమిటీ సభ్యులు పఠాని శ్రీను, తంగేళ్ల నాగమణి, అయితగాని విష్ణు , మునగాల నారాయణ రెడ్డి, ఎలిజాల రమేష్ మరియు గ్రామ శాఖ నాయకులు చింతచెర్ల శ్రీను, సబ్బు రవీందర్ రెడ్డి, వెంకట్ రెడ్డి, పర్శరాములు, నాగయ్య, అంజయ్య, జానమ్మ, పుల్లమ్మ, నాగరాజు, చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుండి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం

- విద్యార్థులు సమయానికి పరీక్ష కేంద్రానికి చేరుకోవాలి.
- పరీక్ష కేంద్రంలో విద్యార్థులకు కావాల్సిన అన్ని మౌలిక వసతులు ఏర్పాటు చేశాము.
- విద్యార్థులు ఎలాంటి ఒత్తిడికి గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి.
- ఎంఈఓ నర్సింగ్ రావు వెల్లడి.




**పెద్దేముల్ మార్చి 19(ప్రజాక్షేత్రం):** రేపటి నుంచి పదవ తరగతి వార్షిక పరీక్షలు ప్రారంభం కానున్నట్లు మండల విద్యాధికారి నర్సింగ్ రావు పేర్కొన్నారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. పెద్దేముల్ మండలంలో మొత్తం మూడు పరీక్ష కేంద్రాలను ఏర్పాటు చేశామని వెల్లడించారు. మండల కేంద్రంలోని బాలర ఉన్నత పాఠశాల, బాలికల ఉన్నతా పాఠశాల... మండల పరిధిలోని మంబాపూర్ జిల్లా పరిషత్ పాఠశాలలో పరీక్ష కేంద్రాలను సిద్ధం చేసినట్లు స్పష్టం చేశారు. మండల వ్యాప్తంగా మొత్తం532 పెద్దముల్ మంది విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన తెలిపారు. దీంట్లో భాగంగా పెద్దేముల్ బాలుర ఉన్నతర పాఠశాల నుండి 196 విద్యార్థులు మరియు బాలికల ఉన్నత పాఠశాల నుండి 162 మంది విద్యార్థులు, మంబాపూర్ లో 174 విద్యార్థులు పరీక్షలు రాస్తున్నట్లు ఆయన వివరించారు. విద్యార్థులు అందరూ ప్రశాంత వాతావరణంలో పరీక్షలు రాసే విధంగా విద్యార్థులకు కావలసిన అన్ని మౌలిక వసతులు... త్రాగునీరు, ఫ్యాన్లు, లైటింగ్ మరియు మరుగుదొడ్లు ఏర్పాటు చేశామని పేర్కొన్నారు. కాబట్టి విద్యార్థులు అందరూ సమయపాలన పాటిస్తూ ఉదయము 8.30 వరకు పరీక్ష కేంద్రానికి చేరుకోవాలని సూచించారు. పరీక్షలు ఉదయము 9:30 నుండి 12:30 వరకు నిర్వహిస్తామని ఆయన తెలిపారు. కావున విద్యార్థులు ఎలాంటి ఒత్తిడిలకు గురికాకుండా ప్రశాంతంగా పరీక్షలు రాయాలి అని విద్యార్థులకు కీలక సూచనలు చేశారు. ముఖ్యంగా పరీక్షలు రాసే పరిసర ప్రాంతంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా, పరీక్ష కేంద్రానికి 100 మీటర్ల దూరం వరకు 144 సెక్షన్ అమలులో ఉంటుందని స్పష్టం చేశారు.

## దువుతూనే అన్ని రంగాలలో మంచి అవకాశాలు.

**మొయినాబాద్ మార్చి 19(ప్రజాక్షేత్రం):** రంగారెడ్డి జిల్లా మొయినాబాద్ మండలం చిన్న మంగళ్లారం గ్రామంలోని ప్రాథమిక ఉన్నత పాఠశాల లో బుధవారం మొయినాబాద్ మండల కాంగ్రెస్ పార్టీ మాజీ ఉపాధ్యక్షులు గన్నెపాగ నర్సింగ్ రావు పదవ తరగతి విద్యార్థుల పరీక్షలకు కావలసిన సామాగ్రిని పంపిణీ చేశారు. చదువుతూనే అన్ని రంగాలలో మంచి అవకాశాలు ఉంటాయని, ఎంతటి కష్టమైనా ఇష్టంగా చదివి బంగారు బాటల వైపు నడవాలని, భవిష్యత్తులో సమ సమాజ స్థాపనకు మీ వంతు కృషి అందించాలని కోరుతూ వారన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వెంకటయ్య, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు, మాజీ ప్రజా ప్రతినిధులు, వివిధ రాజకీయ పార్టీల నాయకులు, చైర్మన్ శంకరయ్య, గ్రామ పెద్దలు, గ్రామస్తులు పాల్గొన్నారు.




## బి,సి రిజర్వేషన్ సాధనకు కృషి చేసిన సీఎం కు కృతజ్ఞతలు జంగటి విద్యనాథ్



**వరంగల్ మార్చి 19(ప్రజాక్షేత్రం):** స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో బీ.సీ లకి 42% రిజర్వేషన్ల సాధనకై కృషి చేస్తున్న సి.యం రేవంత్ రెడ్డి కృషి చరిత్రాత్మకం బీ.సీ రిజర్వేషన్ల బిల్లు అసెంబ్లీలోనే కాదు పార్లమెంట్ లో కూడ ఆమోదం అయ్యే వరకు విశ్రమించేది లేదని తేల్చి చెప్పి మరోసారి తన పోరాటపటిమని చాటిన సియం రేవంత్ రెడ్డి నిరుద్యోగ యువత జీవితాల్లో వరస నోటిఫికేషన్లు పారదర్శకమైన ఫలితాల వెలువడితో బంగారు పంట పండిస్తున్న నేటి కాంగ్రెస్ ప్రభుత్వం సొంత జెండాలని ఎజెండాలని సిద్ధాంతలని పక్కన పెట్టి బీ.సీ రిజర్వేషన్ల పెంపుకి ఆమోదం తెలిపిన నాయకులకి కృతజ్ఞతలు సోమవారం అసెంబ్లీ లో బీ.సీలకు స్థానిక, విద్య ఉద్యోగ రంగాల్లో 42% రిజర్వేషన్లకు సంబందించిన బిల్లులకు తెలంగాణ శాసనసభ ఏకగ్రీవంగా ఆమోదానికి కృషి చేసిన సి.యం రేవంత్ రెడ్డి కి మరియు ఆమోదించిన స్పీకర్ గడ్డం ప్రసాద్ కుమార్ కి మరియు రాష్ట్ర మంత్రి వర్గానికి మరియు అభివృద్ధి ప్రదాత జనగామ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ మాజీ ఎమ్మెల్యే జనగామ డిసిసి అధ్యక్షుడు కొమ్మూరి ప్రతాపరెడ్డి కి మరియు దీనికి సహకరించిన ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జంగిటి విద్యనాథ్.

## ఎన్.హెచ్ నిర్మాణంలో బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలి.

- పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష.
- మంథని డివిజన్ కార్యాలయాల సముదాయ నిర్మాణానికి స్థలం గుర్తించాలి.
- ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి యాప్ లో నమోదు చేయాలి.
- మంథని లో విస్తృతంగా పర్యటించిన జిల్లా కలెక్టర్.



**పెద్దపల్లి బ్యూరో మార్చి 19(ప్రజాక్షేత్రం):** వరంగల్ మంచిర్యాల గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారి నిర్మాణంలో భాగంగా బుష్ క్లియరెన్స్ పనులు వేగవంతం చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అన్నారు. బుధవారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మంథని ప్రాంతంలో విస్తృతంగా పర్యటించారు. మంథని రెవెన్యూ డివిజన్ అధికారి కార్యాలయం, కమ్యూనిటీ హెల్త్ సెంటర్, మాతా శిశు ఆరోగ్య కేంద్రం, అడవి సోమనపల్లి గ్రామంలో నిర్మాణం అవుతున్న ఇందిరమ్మ ఇండ్లు, ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలను కలెక్టర్ తనిఖీ చేశారు. జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ జాతీయ రహదారి ప్యాకేజీ 1 లో భాగంగా మంథని మండలం పుట్టపాక వరకు ట్రెంచ్ కటింగ్ పనులు పూర్తి చేశామని, రోడ్డు అలైన్మెంట్ లోపల రోడ్డు వేసేందుకు వీలుగా పిచ్చి మొక్కలు తొలగించాలని, బుషెస్ క్లియరెన్స్ పనులను వేగవంతం చేయాలని కలెక్టర్ తెలిపారు. మంథని డివిజన్ పరిధిలో కార్యాలయాల సముదాయం నిర్మించుకునేందుకు వీలుగా అనువైన స్థలాన్ని ఎంపిక చేసి ప్రతిపాదనలు అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కమ్యూనిటీ హెల్త్ సెంటర్ లో చేపట్టిన రేనోవేషన్ పనులను పరిశీలించిన కలెక్టర్ రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అన్నారు. పెద్దపల్లి నుంచి మంథని ప్రాంతానికి గైనకాలజిస్ట్ ను కేటాయించడం జరిగిందని, మంథని మాతా శిశు ఆసుపత్రిలో ఈ నెల 22 నుంచి ఈ సేవలు మరింత విస్తృతంగా అందుబాటులో ఉంటాయని కలెక్టర్ పేర్కొన్నారు. అడవి సోమన్ పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి పత్రాలు పంపిణీ చేసిన లబ్ధిదారుల ఇండ్ల నిర్మాణాలను కలెక్టర్ పరిశీలించారు. ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులు జి.మంజుల తో ఇంటి నిర్మాణం పై కలెక్టర్ చర్చించారు. ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పురోగతి వివరాలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ యాప్ లో నమోదు చేస్తూ లబ్ధిదారులకు ప్రభుత్వ సహాయం అందేలా చర్యలు చేపట్టాలని సూచించారు. అడవి సోమన్ పల్లి లోని ఉచ్చతర ప్రాథమిక పాఠశాలలో చేపట్టిన మౌలిక వసతుల పనులను త్వరితగతిన పూర్తి చేయాలని కలెక్టర్ సంబంధిత అధికారులకు సూచించారు. ప్రాథమిక పాఠశాలలోని విద్యార్థులకు కనీస విద్యా ప్రమాణాలు అందేలా చర్యలు తీసుకోవాలని,ప్రతి విద్యార్థికి తెలుగు,ఆంగ్లం చదవడం, రాయడం, కనీస గణిత సామర్థ్యం ఉండేలా ఉపాధ్యాయులు పని చేయాలని అన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మంథని రెవెన్యూ డివిజన్ అధికారి సురేష్, ఇంచార్జి తహసిల్దార్ గిరి, మంథని మున్సిపల్ కమిషనర్ మనోహర్, ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ రాజశేఖర్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచి వర్గీకరణ సాధించిన మందకృష్ణ మాదిగ

- మాదిగలందరూ కృష్ణ మాదిగ కి రునపడి ఉంటారు
- ఎమ్మార్పీఎస్ మడికట్టు ధర్మసాగర్ జగన్, కార్యదర్శి న్యాలట గణేష్ మాదిగ



**చేవెళ్ల మార్చి 19(ప్రజాక్షేత్రం):** అధ్యక్షులు చేవెళ్ల డివిజన్ న్యాలట సిద్ధార్థ ఆధ్వర్యంలో బుధవారం చేవెళ్ల మండలం లోని మడికట్టు గ్రామం లోని అంబేద్కర్ విగ్రహం వద్ద అమరవీరులకు నివాళులు అర్పించి, పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ చిత్రపటానికి క్షిరాభిషేకం నిర్వహించడం జరిగింది.ఈ కార్యక్రమానికి అధ్యక్షులు న్యాలట సిధార్థ న్యాలట ప్రకాష్ మాదిగ, గార్లు పాల్గొని, వారు మాట్లాడుతూ సామాజిక ఉద్యమాల సూర్యుడు, ప్రజా నాయకుడు, మాదిగల ఆత్మగౌరవం సబ్బండ కులాల ఆరాధ్య దైవం పద్మ శ్రీ మంద కృష్ణ మాదిగ మూడు దశాబ్దాల అలుపెరుగని పోరాట ఫలితమే ఈ ఎస్సీ రిజర్వేషన్ బిల్లు అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలను వర్గీకరణకు అనుకూలంగా మాట్లాడే, వ్యవహరించే అనివార్య పరిస్థితులను తన అలుపెరుగని పోరాటం ద్వారా కల్పించి, తెలంగాణ రాష్ట్ర శాసనసభలో బిల్లు పెట్టేలాగా చేసి నేడు విజయవంతంగా బిల్లును సాకారం చేసుకోగలిగాం. ఈ వర్గీకరణ బిల్లు ఆమోదం ద్వారా తెలంగాణ రాష్ట్రంలోని మాదిగ విద్యావంతులకు ఎంతో మానసిక ధైర్యం కొండంత ఆశ జీవితాల పైన కలిగింది, నేడు తెలంగాణ రాష్ట్రంలోని విద్యావంతులు అంతా కూడా మందకృష్ణ మాదిగ కి జీవితకాలం రుణపడి ఉండాల్సినటువంటి పరిస్థితులు. మూడు దశాబ్దాలుగా ఎమ్మార్పీఎస్ చేసిన సామాజిక పోరాటాలకు అన్ని రకాలుగా సహకరించిన సబ్బండ కులాల ప్రజాస్వామ్య వాదులకి ప్రతి ఒక్కరికి పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు. కార్యక్రమంలో న్యాలట నాగేష్, యన్, గోవర్ధన్, న్యాలట అశోక్ డి, నాగేష్, గన్నారం జశ్వంత్, న్యాలట ప్రకాష్, డి,హరీష్, డి శేఖర్, ఎన్ కృష్ణకుమార్, ఎన్ శ్రీధర్, ఎన్ శంకరయ్య, డి మొగులే, డి. యాదయ్య, వెంకటయ్య,గ్రామ ప్రజలు మరియు తదితరులు పాల్గొన్నారు.

## కొండకల్ మార్కెట్ యార్డులో మద్యం సేవించిన ఇద్దరు యువకులకు జరిమానా

- గ్రామపంచాయతీ పరిధిలో మద్యం సేవనంపై కఠిన చర్యలు
- సెక్రటరీ రియాజ్ హెచ్చరిక



**శంకర్ పల్లి మార్చి 19(ప్రజాక్షేత్రం):** కొండకల్ మార్కెట్ యార్డులో ఇద్దరు యువకులు మద్యం సేవిస్తూ పట్టుబడ్డారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సెక్రటరీ రియాజ్, వారికి రూ.1000 జరిమానా విధించారు. గ్రామపంచాయతీ పరిధిలో మద్యం సేవించడం, చెత్త వేయడం వంటి చర్యలపై కఠిన నిబంధనలు అమలులో ఉన్నాయని ఆయన స్పష్టం చేశారు. సెక్రటరీ రియాజ్ మాట్లాడుతూ, “గ్రామ పరిసరాలను శుభ్రంగా ఉంచడం ప్రతి ఒక్కరి బాధ్యత. మద్యం సేవించి ప్రజలను అసౌకర్యానికి గురి చేసే వారిపై కఠిన చర్యలు తీసుకుంటాం” అని హెచ్చరించారు. అంతేకాకుండా, తదుపరి ఇలాంటి సంఘటనలు పునరావృతమైతే “మరింత గట్టి శిక్షలు విధిస్తాం” అని పేర్కొన్నారు. ఈ సందర్భంగా గ్రామ పెద్దలు, యువకులు మద్యం సేవనపై అవగాహన పెంచుకోవాలని, సమాజంలో శుభ్రమైన మరియు ఆరోగ్యకరమైన వాతావరణాన్ని నెలకొల్పే దిశగా అందరూ సహకరించాలని కోరారు.

## మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష ప్యాడ్లు, పెన్నులు వితరణ....



**బోనకల్, మార్చి 19(ప్రజాక్షేత్రం):** మాగి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మధిర నియోజకవర్గం బోనకల్ మండల పరిధిలో ఉన్న చిరునోముల గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి విద్యార్థిని విద్యార్థులకు పరీక్షా ప్యాడ్స్ మరియు పెన్నులు వితరణ చేశారు. ఈ సందర్భంగా మాగి ఫౌండేషన్ వ్యవస్థాపకులు మాగి ముఖేష్ మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణతో చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోపించాలని అన్నారు.. మంచి మార్కులు సాధించి తల్లిదండ్రులకు మరియు ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. ఉత్తమ మార్కులు సాధించిన విద్యార్థులకు మాగి ఫౌండేషన్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో మాగి ఫౌండేషన్ కార్యదర్శి ప్రశాంతి, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్. దుర్గాప్రసాద్, ఉపాధ్యాయులు ఏవిఆర్ ఆచార్యులు, ఎం తిరుపతరావు, విష్ణువర్ధన్, మరియు యశ్వంత్, విక్కీ తదితరులు పాల్గొన్నారు.

## భీంగల్ ప్రజలు జట్టక్క పండగలో ప్రతి ఒక్కరూ హాజరై విజయవంతం చేయండి.

**భీంగల్ సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ**

**భీంగల్ మార్చి 19(ప్రజాక్షేత్రం):** భీంగల్ పట్టణంలోని సర్వ సమాజ్ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో మార్చి 21 రోజున శుక్రవారం ఉదయం జట్టక్క పండగ నిర్వహించడం జరుగుతుందని,స్థల పరిశీలన చేసి రూట్ మ్యాప్ చేయడం జరిగిందని,కమిటీ సభ్యుల ద్వారా సంఘాలకు తెలియజేయడం జరిగిందని తెలిపారు. జట్టక్క పండగని చాలా సంవత్సరాల నుంచి జరపలేం కాబట్టి భీంగల్ ప్రజలు తప్పకుండా ప్రతి ఒక్కరు హాజరై పండగని విజయవంతం చేయవలసిందిగా సర్వ సమాజ్ కమిటీ తరపున ఆహ్వానం తెలిపారు.



## పదో తరగతి ఉన్నంత ర్యాంకులు సాధించాలని రావుల రమేష్.

**చదువు ద్వారానే మీ భవిష్యత్తు మారుతుంది.**

**గట్టుప్పల్ మార్చి 19(ప్రజాక్షేత్రం):** పదో తరగతి విద్యార్థులు పరీక్షలకు సన్నద్ధం అవుతున్న వేళ పరీక్షలు రాయడానికి అవసరమైన సామాగ్రిని విద్యార్థులకు ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి స్ఫూర్తితో కాంగ్రెస్ పార్టీ గట్టుప్పల మండల ఉపాధ్యక్షులు రావుల రమేష్ తన సొంత నిధులతో సమకూర్చారు. అలాగే విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించి వెల్మకన్నె గ్రామానికి, వారి తల్లిదండ్రులకు, వెల్మకన్నె జడ్పీహెచ్ఎస్ స్కూల్ ఉపాధ్యాయులకు మంచి పేరు తీసుకురావాలని తన ప్రసంగంలో పేర్కొన్నారు. ఇలాగే ముందు ముందు కూడా తన సహాయ సహకారాలు అందిస్తానని రావుల రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ భీమనపల్లి పారిజాత మారయ్య, శ్రీరాములు, దుర్గయ్య, రమేష్, రిజ్వాన ప్రధానోపాధ్యాయులు, మరియు ఉపాధ్యాయులు విద్యార్థిని తల్లిదండ్రులు పెద్ద ఎత్తున హాజరయ్యారు.



## రోడ్డుప్రమాదంలో కానిస్టేబుల్‌కు గాయాలు

**తెలంగాణ బ్యూరో, మార్చి 19(ప్రజాక్షేత్రం):** ఔటర్‌రింగ్‌రోడ్డుకు ఉన్న సర్వీస్‌రోడ్డులో జరిగిన రోడ్డు ప్రమాదంలో ట్రాఫిక్ కానిస్టేబుల్‌కు గాయాలయ్యాయి. నార్సింగ్ ప్రాంతంలో నివాసముంటున్న ట్రాఫిక్‌కానిస్టేబుల్ బుధవారం డ్యూటీ నిమిత్తం తన ద్విచక్ర వాహనంపై గచ్చిబౌలికి బయల్దేరాడు. కాగా, ఔటర్‌కు అనుసంధానమై ఉన్న సర్వీస్‌రోడ్డులోకి రాగానే వేగంగా దూసుకొచ్చిన ఆటో అతని బైక్‌ను ఢీకొట్టింది. ప్రమాదంలో కానిస్టేబుల్‌కు కాలు విరిగింది. కాగా, యాక్సిడెంట్‌చేసిన ఆటో డ్రైవర్‌పారిపోవటానికి ప్రయత్నించగా స్థానికులు అతన్ని పట్టుకుని పోలీసులకు అప్పగించారు. నార్సింగి పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

# 30ల్లో పెళ్లా.. ఈ జాగ్రత్తలు పాటించాల్సిందే!

పెళ్లి ప్రతి ఒక్కరి జీవితంలో అత్యంత కీలకమైన ఘట్టం. కానీ ప్రస్తుతం మారిన జీవనశైలి.. ఈ పెళ్లి అన్ని కాన్సెప్ట్‌లో అనేక మార్పులను తీసుకొచ్చింది. యువతలో పెళ్లిపై అభిప్రాయం మారింది. పెళ్లి అంటే వందేళ్ల బంధం అనే దగ్గర నుంచి పెళ్లి అంటే పెద్ద నరకం అనే భావనలోకి వెళ్తున్నారు యువత. మగవారితో సమానంగా ఆడవారు సైతం ఉద్యోగాలు చేయటం, ఆర్థికంగా వారు నిలదొక్కుకోవటం, డబ్బు సంపాదనలో పడి పెళ్లిని పక్కన పెడుతున్నారు. దీని కారణంగానే 30 ఏళ్లు వచ్చినా పెళ్లి గురించి ఆలోచించటం లేదు. బాగా స్థిరపడిన తరువాతే, లేటు వయస్సులో పెళ్లిపీటలు ఎక్కుతున్నారు నేటి మహిళలు. అయితే మూడు పదుల వయస్సులో పెళ్లి చేసుకున్నవారికి కొన్ని ఇబ్బందులు తప్పవని అంటున్నారు నిపుణులు. మరి ఆ ఇబ్బందులు ఏంటో, వాటిని ఏ విధంగా గట్టెక్కాలో తెలుసుకుందాం.

2030 ఏళ్ల సమయంలో తన గురించి, తన కెరీర్ గురించి తప్పా కుటుంబంపై ఎవరికీ అంత ఏకాగ్రత ఉండదు. దీనికి మహిళలు ఏమీ అతీతులు కాదు. అప్పటి వరకు ఆఫీసు, సంపాదనపై ఉన్న మహిళ .. పెళ్లి కాగానే, కుటుంబంపై ఏకాగ్రత పెట్టలేరు. క్రమంగా అలవాటు అవుతుంది. అది కూడా, కుటుంబంపై క్రమంగా ఆసక్తి పెంచుకునేందుకు ప్రయత్నం చేసినప్పుడు మాత్రమే. ఎక్కువగా భార్యాభర్తలు ఇద్దరి వయస్సు 30 దాటిన తరువాత పెళ్లి (Marriage) చేసుకొని ఉంటే, సంతృప్తిగా వైవాహిక జీవితాన్ని ఆస్వాదించలేరని నిపుణులు చెప్తున్నారు.



### మనస్పర్థలకు ఆస్కారం

భార్యాభర్తలిద్దరూ ఉద్యోగాలుకు వెళ్లటం, ఎప్పుడో ఇంటికి తిరిగి రావటం వల్ల.. ఒకరి గురించి మరొకరు తెలుసుకునే అవకాశం ఉండదు. దీనివల్ల ఇద్దరి మధ్యా మనస్పర్థలు ఎక్కువగా వచ్చే ఆస్కారం ఉంది. ఈ కారణంతోనే లేటు వయస్సులో పెళ్లి చేసుకున్నా.. చాలా త్వరగా విడాకులు తీసుకుంటున్నవారు ఎక్కువయ్యారు.

### పిల్లలు పుట్టే అవకాశం తక్కువ

మహిళలలో ముప్పై దాటాక, వారి శరీరంలో ఎన్నో మార్పులు జరుగుతూ ఉంటాయి. రుతుక్రమంలో మార్పులు రావటం వల్ల, పెళ్లి అనంతరం పిల్లలు పుట్టే అవకాశం తక్కువ. పైగా భార్యాభర్తలిద్దరూ సంపాద కోసం పరుగులు తీయటంలో బిజీబిజీగా గడపటంతో.. దంపతుల మధ్య ఏకాంతం చాలా తక్కువుగా ఉంటుంది. శృంగార జీవితాన్ని ఆస్వాదించకుండా.. యాంత్రికంగా చేస్తారని నిపుణులు తెలిపారు. దీని కారణంగానే మహిళలు అండం విడుదలయ్యే సమయంలో వీరు కలిసే అవకాశం తక్కువని అంటున్నారు.

మరి ముప్పై దాటిని వారు తమ దాంపత్య జీవితాన్ని సుఖంగా గడపటానికి కొన్ని టిప్స్ చెప్తున్నారు నిపుణులు. ఈ చిట్కాలు పాటిస్తే.. కుటుంబంలో ఎటువంటి చింతా ఉండదని అంటున్నారు.



1. ఇద్దరూ ఉద్యోగాలు వెళ్లినట్లయితే, ఇద్దరూ వీకాఫ్ రోజులలో ఒకరి గురించి ఒకరు తెలుసుకోవాటానికి ప్రయత్నం చేయాలి. అప్పుడే ఇద్దరి ఇష్టాలు, అయిష్టాలు తెలుసుకోవటంతో మనస్పర్థలు రాకుండా ఉంటాయి. ఇంట్లో పనిని ఇద్దరూ షేర్ చేసుకోవటంతో, ఇబ్బందులే ఉండవు.
2. పెళ్లి కాగానే పిల్లల గురించి ప్లాన్ చేసుకోవటం ఉత్తమం. ఈ వయస్సులో మిస్ కారేజ్ అయ్యే రిస్క్ ఎక్కువ. అందువల్లే నిపుణులు పిల్లల గురించి ప్లాన్ చేసుకోమని చెప్తున్నారు.
3. సెక్స్ లైఫ్‌ను ఎంజాయ్ చేయండి. కొత్తకొత్త ప్రదేశాలకు వెళ్తూ ఉండటంతో మూడ్ ఛేంజ్ అవుతూ ఉంటుంది. యాంత్రికంగా ఉండకుండా, నవ్వుతూ, నవ్విస్తూ ఉండండి.
4. ఆఫీసు విషయాలు ఇంటి వరకూ తీసుకురాకండి. కుటుంబ సభ్యులతో కలివిడిగా ఉండటం అలవాటు చేసుకోండి.
5. వారాంతాల్లో, పండగల సమయంలో ఇరు కుటుంబ సభ్యులతో సరదాగా గడపండి. ఇవి పాటిస్తే.. లేటు వయస్సులో పెళ్లి అయినా.. దాంపత్య జీవితంలో సుఖంగా ఉండొచ్చు



# నోరూరించే సగ్గుబియ్యం బోండాలు

ప్రతిరోజూ స్నాక్స్ ఏం తినాలో తెలియక సతమతమవుతుంటారు చాలా మంది. బయటవి తినాలంటే అవి ఎలా తయారు చేసుకుంటారో అన్న అనుమానం. ఇంట్లో చేసుకుందాం అంటే ఏం చేసుకోవాలో అర్థం కాకపోవడం ఒక పెద్ద ఛాలెంజ్ అయితే.. వాటి తయారీకి పట్టే అధిక సమయం ఇంకో అతిపెద్ద సవాల్ అనే చెప్పకోవాలి. అలాంటి వారి కోసం ఈ సగ్గుబియ్యం బొండాలు. వీటిని తక్కువ సమయంలో తయారు చేసుకోవడమే కాకుండా.. వీటి రుచిన ఒక్కసారి చూస్తే మళ్ళీమళ్ళీ చేసుకుంటారు. మరి వీటిని ఎలా తయారు చేసుకోవాలో చూద్దామా..



**కావలసిన పదార్థాలు:**

సగ్గుబియ్యం – ఒక కప్పు,
బటర్ మిల్క్ ఒక కప్పు,
ఉప్పు – తగినంత,
పచ్చిమిర్చి- రెండు
అల్లం – చిన్నముక్క,
బియ్యప్పిండి – పావుకప్పు,
పల్లీలు – రెండు టేబుల్ స్పూన్లు,
కొత్తిమీర – ఒక కట్ట,
కరివేపాకు – రెండు రెమ్మలు,
ఎండుకొబ్బరి తురుము – రెండు టేబుల్ స్పూన్లు,
జీలకర ఒక టీస్పూన్ నూనె డీప్ ఫ్రైకి సరిపడా.

**తయారీ విధానం:** ఒక బౌల్ సగ్గుబియ్యాన్ని తీసుకుని నీళ్లతో శుభ్రంగా కడగాలి. తరువాత అందులో బటర్ మిల్క్ పోయాలి. తరిగిన పచ్చిమిర్చి, అల్లంముక్క, తగినంత ఉప్పు వేసి కలియబెట్టాలి. మూత పెట్టి పక్కన పెట్టుకోవాలి, పల్లీలను వేయించి పొడి చేసుకోవాలి. సగ్గుబియ్యం బటర్‌ని గ్రహించి మెత్తగా అవుతాయి. ఇప్పుడు బియ్యప్పిండి, పల్లీల పొడి, కొత్తిమీర, కరివేపాడు, కొబ్బరి తురుము, జీలకర్ర వేసి కలుపుకోవాలి. అవసరమైతే నీళ్లు కలుపుకోవచ్చు. తరువాత స్టన్స్ పాన్ పెట్టి నూనె పోయాలి. అరచేతులకు కాస్త నూనె రాసుకుని మిశ్రమాన్ని కొద్దికొద్దిగా తీసుకుంటూ బోండాల్లా చేసుకుంటూ నూనెలో వేసి వేయించుకుంటే బోండాలు రెడీ.

# పెయిన్ కిల్లర్స్ వాడుతున్నారా తప్పకుండా ఈ విషయం తెలుసుకోండి

ప్రస్తుత పరుగుల ప్రపంచంలో చీటికి మాటికి నొప్పులు రావడం చాలా సాధారణమైపోయింది. అధికంగా కూర్చోవడం వల్ల నడుము నొప్పులు, తలనొప్పి, ఇలా మరెన్నో సమస్యలు. రాత్రి పడుకునే సమయానికి శరీరంలో ఏదో ఒక భాగం నొప్పి పుడుతుండటం చాలా సాధారణమైపోయింది. ఇలా మనకు బాడీలో చిన్న పెయిన్ వచ్చినా వెంటనే బాడీ సహకరించడం లేదు అని పెయిన్ కిల్లర్ వేసుకుంటాము.. మనమే కాదు పండు ముసలి నుంచి యంగ్ కుర్రాడు వరకూ ఇదే.. ఈ మధ్య చిన్నపిల్లలకు కూడా కాలు చెయ్యి నొప్పి వస్తోంది అంటే పెయిన్ కిల్లర్ వేయడం చేస్తున్నారు పేరెంట్స్ .

ఇలా తెలిసి తెలియని మందులు వాడటం అసలు సమస్య ఏమిటో తెలియకుండా మెడిసన్ తీసుకుంటే చాలా సమస్యలు వస్తాయి అంటున్నారు డాక్టర్లు , ఇక పెద్ద వారి విషయం ఎలా ఉన్నా ఈ పెయిన్ కిల్లర్స్ అధిక మోతాదులో వాడితే విషపూరితం అవుతాయి అంటున్నారు. తాజాగా అమెరికాలోని ఎమోరీ యూనివర్సిటీ పరిశోధకులు. పెయిన్ కిల్లర్లు అధిక మోతాదులో తీసుకుంటే అవి విషపూరితం అవుతాయని తమ అధ్యయనంలో వెల్లడైనట్టు చెప్పారు. చిన్నారుల్లో ఓపియాడ్ మహమ్మారి తీవ్ర ప్రభావం చూపుతుందని తేలిందని తెలిపారు మన ప్రపంచంలో పెయిన్ కిల్లర్స్ ఎక్కువ వాడుతున్న దేశం అమెరికా అందులో చిన్నారులు కూడా 60 శాతం మంది అదే పెయిన్ కిల్లర్స్ వాడుతున్నారట.



SHOW TIME

08 | ప్రజాక్షేత్రం
PRAJA KSHETRAM
ప్రతీ క్షణం.. ప్రజల పక్షం

20.03.2025
గురువారం | హైదరాబాద్



# LCU ప్రాజెక్టులపై లోకేశ్ కనగరాజ్ ఫోకస్



కోలీవుడ్ టేకింగ్ అండ్ మేకింగ్ స్టైల్ మార్చి సినిమాటిక్ యూనివర్స్ అనే కొత్త వర్డ్, వరల్డ్ సృష్టించాడు డేరింగ్ డైరెక్టర్ లోకేశ్ కనగరాజ్. ఫస్ట్ మూవీ మానగరం తో సెన్సేషన్ క్రియేట్ చేసి సెకండ్ పిక్చర్ ఖైదీతో ఓవరాల్ సినీ ఇండస్ట్రీ తనవైపు చూసేలా చేసుకున్నాడు. లోకీ టేకప్ చేసిన ఏ మూవీ కూడా ఇప్పటి వరకు బోల్తా పడిన దాఖలాలు లేవు. కాస్త వయెలెన్స్ ఎక్కువగా ఉన్నప్పటికీ ఇప్పటి మార్కెట్, ట్రెండ్‌కు తగ్గట్లు సినిమాలు తీసి సక్సెస్ అయ్యాడు యంగ్ డైరెక్టర్. ఇళయ దళపతితో మాస్టర్, లియో, కమల్ తో విక్రమ్ సినిమాలు లోకిని కోలీవుడ్ దర్శకుల జాబితాలో టాప్ చైర్‌లో కూర్చోబెట్టాయి.

ప్రజెంట్ తన ఫేవరేట్ హీరో రజనీకాంత్‌తో కూలీ చేస్తున్నాడు ఈ డైనమిక్ డైరెక్టర్. దీని తర్వాత మళ్లీ లోకేశ్ కనగరాజ్ సినిమాటిక్ యూనివర్శ్‌లోకి ఎంట్రీ ఇవ్వబోతున్నాడు. కార్తీతో ఖైదీ 2 ఉండబోతుందని ఆల్మోస్ట్ కన్ఫమ్ అయ్యింది. కూలీ కంప్లీటయ్యాక ఖైదీ 2 సెట్స్ పైకి వెళ్లనుంది. యాక్షన్, కట్ చెప్పడంలోనే కాదు నిర్ణయాలు కూడా డేరింగానే తీసుకుంటాడు లోకేశ్. జస్ట్ 10 సినిమాలు తీసి ఇండస్ట్రీ నుండి క్విట్ అవుతానని స్టేట్మెంట్ ఇచ్చి అందరికీ షాక్ ఇచ్చాడు. ఈ లెక్కన చూస్తే కూలీతో కలుపుకుని ఆరు సినిమాలు కంప్లీట్ చేశాడు. ఎల్సీయులో భాగమైన ఖైదీ2, విక్రమ్ 2, రోలెక్స్ ఉండనున్నాయి. ఇక్కడ వరకు ఓకే మరీ మిగిలిన సినిమాల సంగతి చూస్తే అమీర్ ఖాన్‌తో మూవీ చేయబోతున్నట్లు టాక్ నడుస్తుంది. అలాగే ప్రభాస్, రామ్ చరణ్‌లతో కూడా ప్రాజెక్టులుండబోతున్నాయని సమాచారం.

## ఇదీ మహేశ్ రేంజ్.. ఇక ఏ గొడవ లేనట్టే?




మహేశ్ బాబు, రాజమౌళి సినిమా నుంచి ఎలాంటి అఫీషియల్ అప్డేట్స్ రావడం లేదు. దీంతో లీకులతోనే సరిపెట్టుకుంటున్నారు మహేశ్ ఫ్యాన్స్. ఇప్పటికే హైదరాబాద్‌లో ఓ షెడ్యూల్‌ని పూర్తి చేసిన జక్కన్న లేటెస్ట్ ఒడిశా షెడ్యూల్ కూడా కంప్లీట్ చేశారు. గత కొన్ని రోజులుగా ఈ సినిమా షూటింగ్ ఒడిశాలోని కోరాపుట్ జిల్లాలో జరుగుతుండగా ఇప్పుడు ఆ షెడ్యూల్ పూర్తయింది. దీంతో మహేశ్ బాబు, రాజమౌళి, ప్రియాంక చోప్రాతో అక్కడి అభిమానులు ఆటోగ్రాఫ్స్ తీసుకున్నారు. సెట్‌లో మహేశ్, ప్రియాంక, రాజమౌళితో పలువురు దిగిన ఫొటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. చివరి రోజు రాజమౌళి అక్కడున్న లోకల్ వాళ్లతో కలిసి వాలీబాల్ కూడా ఆడారు.

ఇక ఒరిస్సా షెడ్యూల్ ముగిసిన సందర్భంగా కోరాపుట్ హాస్పిటాలిటీకి ధన్యవాదాలు చెప్పాడు రాజమౌళి. అలాగే ఓ ప్రత్యేక నోట్ కూడా రిలీజ్ చేశారు. ఇందులో రాజమౌళి SSMB29 అని ట్యాగ్ పెట్టి సంతకం చేశారు. దీంతో మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్ అఫీషియల్ వర్కింగ్ టైటిల్ SSMB29 ఫిక్స్ అయిందని చెప్పాలి. ముందు నుంచి ఈ ప్రాజెక్ట్‌ను మహేశ్ బాబు 29వ సినిమాగానే చెబుతు వచ్చారు. కానీ ఆ తర్వాత రాజమౌళి, మహేష్ బాబు పేర్లు కలిపి SSRMB అనే కొత్త ట్యాగ్ లైన్ బయటికి వచ్చింది. ఈ విషయంలో మహేశ్ ఫ్యాన్స్ కాస్త అప్సెట్ అయ్యారు. కానీ ఇప్పుడు స్వయంగా రాజమౌళినే SSMB29 ట్యాగ్‌తో సంతకం చేశారు. కాబట్టి ఇక నుంచి SSRMB కాదు SSMB29గా మహేశ్, రాజమౌళి ప్రాజెక్ట్ కొనసాగనుంది. ఇదీ మహేశ్ బాబు రేంజ్ అని సోషల్ మీడియాలో కామెంట్స్ చేస్తున్నారు ఘట్టమనేని అభిమానులు.

## శివగామి క్యారెక్టర్ చేయను..



కొంత మంది నటినటులు ఏళ్ళ తరబడి ఇండస్ట్రీలో కొనసాగుతున్నా. వారి ఫేమ్, ప్రేక్షకుల్లో వారి పై అభిమానం ఎక్కడ తగ్గదు. అలాంటి వారిలో సినీ నటి హేమ ఒకరు. తెలుగుతో పాటు తమిళ్,మలయాళం, హిందీ భాషల్లో దాదాపు 500కి పైగా చిత్రాల్లో నటించి తనకంటూ ఒక గుర్తింపు, తిరుగులేని స్థాయి, స్థానం సంపాదించుకుంది. ఒక్కప్పుడు ప్రతి ఒక మూవీలో ఆమె పాత్ర కచ్చితంగా ఉండి తీరాల్సిందే. అలాంటిది ఈ మధ్య ఇండస్ట్రీకి పూర్తిగా దూరంగా ఉంటుంది. అయితే తాజాగా ఓ షాపింగ్ మాల్ ఒపెన్నింగ్‌కి వచ్చిన హేమ తను ఓ షాకింగ్ డిసిషన్ తీసుకున్నట్లు తెలిపింది.. 'అతడు' మూవీలో బ్రహ్మానందం, హేమ కాంబినేషన్‌లో వచ్చే సీన్‌లు ఎంత హైలెట్ అయ్యాయి మనకు తెలిసిందే. అందుకే నటి హేమ ఎన్ని సినిమాలు చేసినా అతడు సినిమా గురించే అడుగుతుంటారు. మరి అలాంటి పాత్రలు ఎప్పుడు చేస్తారు.. అని తాజాగా షాపింగ్ మాల్ ఒపెన్నింగ్‌కి వచ్చిన హేమను అడిగితే.. అలాంటి పాత్రలు కాదు.. అసలు ఇకపై ఎలాంటి పాత్రలు చేయనని ట్విస్ట్ ఇచ్చింది.. హేమా మాట్లాడుతూ ' నేను యాక్ట్ చేయడం మానేశాను. నాకు 14 ఏళ్ల వయసు అప్పటి నుంచి కష్టపడుతున్నాను. నన్ను నేను ప్రేమించుకుంటూ చిల్ అవుతూ, చాలా హ్యాపీగా ఉన్నాను. నాకు బోర్ కొట్టి మళ్లీ యాక్ట్ చేయాలని అనిపించినప్పుడు చేస్తాను. ప్రజెంట్ అయితే శివగామి లాంటి క్యారెక్టర్ ఇచ్చినా కూడా చేయను' అని చెప్పకొచ్చింది హేమ.

## నా గురించి మాట్లాడే అర్హత నీకు లేదు

బాలీవుడ్ ఫైర్ బ్రాండ్ గా గుర్తింపు తెచ్చుకుంది స్టార్ హీరోయిన్ కంగనా రనౌత్. మూవీస్ విషయం కాస్త పక్కన పెడితే.. తన జోలికి ఎవరైనా వస్తే మాత్రం చెంపదెబ్బ కొట్టినట్టు సమాధానం ఇస్తుంది. అందుకే తనతో మాట్లాడటానికి చాలా మంది వెనకడుగేస్తారు. ముఖ్యంగా బాలీవుడ్ నటి అయినప్పటికి ఎప్పుడు హిందీ వారి మీద ఆరోపణలు చేస్తూ వార్తల్లో నిలుస్తూ ఉంటుంది. అయితే తాజాగా ఓ దర్శక నిర్మాత పై ఆగ్రహం వ్యక్తం చేసింది.. రీసెంట్‌గా కంగన్న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జీవితం ఆధారంగా 'ఎమర్జెన్సీ' అనే చిత్రం ద్వారా ప్రేక్షకుల ముందుకు వచ్చింది. ఈ సినిమాకు దర్శకత్వం వహించడంతో పాటు నిర్మాతగానూ వ్యవహరించిన కంగనా. ఎన్నో అడ్డంకులు దాటుకుని ఈ ఏడాది విడుదలైన ఈ చిత్రం నార్మల్ టాక్ తెచ్చుకుంది. ప్రజంట్ OTT లో మాత్రం విశేషంగా ఆకట్టుకుంటోంది. అయితే ఈ మూవీపై సంజయ్ గుప్తా ఎక్స్ వేదికగా ఓ పోస్ట్ పెట్టారు.. ' 'ఎమర్జెన్సీ' మూవీ చూశాను. కంగనా ఇంత చక్కగా రూపొందిస్తారని నేను ఊహించలేదు. ఆమె నా అంచనాలు తారుమారు చేశారు. ఇదొక అద్భుతమైన చిత్రం. ఈ సినిమాను ఆమె తెరకెక్కించిన తీరు.. ఆమె నటన చాలా బాగుంది' అని ఆయన రాసుకొచ్చారు. అయితే ఈ మాటల పై కంగనా ఫైర్ అయ్యింది..'నా పై ముందుగానే ఒక అభిప్రాయానికి వచ్చినట్టు ఆయన తన పోస్ట్ లో తెలిపారు. నేను ఎలాంటి సినిమా చేశానో మీకు ముందే ఎలా తెలుసు..! నా గురించి ముందే తెలుసుకునేందుకు మీ వద్ద ఏమైనా అద్భుత శక్తులు ఉన్నాయా? ఒక వ్యక్తి గురించి ఒక అభిప్రాయానికి రావడానికి ముందు వాళ్ల గురించి అన్ని విషయాలు తెలుసుకోవాలి. అయినా నన్ను జడ్జ్ చేసేందుకు మీకున్న అర్హతలు ఏమిటి? మీరు ఎలాంటి సినిమాలు రూపొందించారు? ఇండస్ట్రీలో ఉన్నవాళ్లు ఎలాంటి సినిమాలు తెరకెక్కిస్తున్నారో ఒక్కసారి చెక్ చేసుకోవాలి' అని గట్టిగా ఇచ్చి పడేసింది కంగనా.



సాయీ మంజ్రేకర్

## టాలీవుడ్‌పై కాన్సన్ట్రేషన్ చేస్తోన్న ఫ్లాప్ బ్యూటీ

బాషా నటుడు, టాలీవుడ్ ప్రముఖ విలన్ మహేశ్ మంజ్రేకర్ నటనను వారసత్వంగా తీసుకుని ఇండస్ట్రీలోకి అడుగుపెట్టింది ఆయన తనయ సాయీ మంజ్రేకర్. సల్మాన్ ఖాన్ దబాంగ్ 3తో హీరోయిన్‌గా ఎంట్రీ ఇచ్చిన ఈ ముంబయి ముద్దుగుమ్మ డాడీ సూచనలతో టాలీవుడ్ ఎంట్రీ ఇచ్చింది. వరుణ్ తేజ్ ఘనిలో తెలుగు స్క్రీన్ పైకి తెరంగేట్రం చేసింది స్టార్ కిడ్. కానీ అమ్మడికి లక్ కలిసి రాలేదు. సినిమా బాక్సాఫీస్ దగ్గర బోల్తా పడింది.

మహేశ్ బాబు నిర్మాతగా వ్యహరించిన 'మేజర్' చిత్రంలో అడివిశేష్ సరసన నటించింది సాయీ మంజ్రేకర్. ఈ సినిమా హిట్టుగా నిలిచినప్పటికీ శేష్ ఖాతాలో క్రెడిట్ వెళ్లిపోయింది. ఆ తర్వాత రామ్ సరసన స్కందలో నటించింది భామ. కానీ ఈ సినిమా కూడా ఫ్లాప్ టాక్ తెచ్చుకుంది. తెలుగులో చేసిన మూడింటిలో రెండు ఫ్లాప్స్ రావడంతో హిందీ పరిశ్రమకు చెక్కేసింది సాయీ. కానీ టాలీవుడ్ పై మనసు చంపుకోలేదు. పడిన చోటే పేరు తెచ్చుకోవాలని టాలీవుడ్‌పై మరింత కాన్సన్ట్రేషన్ పెడుతుంది సాయీ మంజ్రేకర్. తెలుగులో మంచి ఆఫర్లను కొల్లగొడుతుంది. ప్రజెంట్ టీటౌన్‌లో రెండు సినిమాలకు కమిటయ్యింది అమ్మడు. కళ్యాణ్ రామ్, విజయ శాంతి తల్లీకొడుకులుగా నటిస్తోన్న'అర్జున్ సన్నాఫ్ వైజయంతి'లో హీరోయిన్‌గా నటిస్తోంది. అలాగే నిఖిల్ సరసన 'ద ఇండియా హౌజ్'లో యాక్ట్ చేస్తోంది. దీన్ని రామ్ చరణ్ కో ఓనర్‌గా వ్యవహరిస్తున్న వి మెగా పిక్చర్స్ నిర్మిస్తోంది. ఈ రెండు కూడా ఈ ఏడాదిలో రిలీజయ్యే అవకాశాలున్నాయి. మరి నిఖిల్, కళ్యాణ్ రామ్‌ల్లో సాయీని లేడీ లక్కుగా మార్చే హీరో ఎవరవుతారో చూద్దాం.

PRINTED, PUBLISHED AND OWNER BY K PRAVEEN KUMAR, PRINTED AT M R PUBLICATIONS, #631880, VANASTHALIPURAM, RANGA REDDY (DIST), HYDERABAD, TELANGANA 500070. PUBLISHED AT H.NO. 250 SHANKAR PALLY, RANGA REDDY, HYDERABAD, TELANGANA 501203. EDITOR : K PRAVEEN KUMAR. PHONE NUMBER 9177920459, EMAIL ID : PRAJAKSHETRAM1@GMAIL.COM, HTTPS://PRAJAKSHETRAM.IN, RNI NO. TELTEL/12330